


## సిరా చుక్క

6 గ్యారంటీలు ఎటు పోయినాయి
420 హామీలు ఏమైనాయి
ఇల్లు ఇల్లు తిరిగి కాంగ్రెస్కు
ఓట్లేపిచ్చిన కార్యకర్తలు
కార్యకర్తల ఆశలు ఆవిరి అయ్యాయా
ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం
యుద్ధం చేయాల్సిన జంజీ మరి ఏం చేస్తుంది
ఆహో ఓహో మా లీడర్ గొప్పోడు
అని స్టేటస్ లు పెట్టడమేనా
నిజంగా మన నియోజకవర్గంలో
అభివృద్ధి చెందిందా మన మండలంలో
ఎన్ని బెల్ట్ షాపులు ఉన్నాయి
మన మండల ప్రజలు ఎంత
మన మండలంలో వైద్యం అందుతుందా
ఏ ఒక్క నాయకుడైన
ఏ ఒక్క కార్యకర్త అయినా
పేద ప్రజల వైపు చూసి ప్రశ్నా వేస్తా ఉన్నారా
కాంగ్రెసొచ్చి దాదాపు మూడు సంవత్సరాలు
అవుతుంది మరి ఒరగబెట్టింది ఏంటి ?
తెలంగాణ జంజి ఎందుకు ఉద్యమాలు
చేయలేక పోతుంది
అందరూ జంజిలాబాటే
మరి వాళ్ళ మాటకు విలువ ఎక్కడ

– శ్వేత రెడ్డికోదాడ..,




# ప్రజా వాయిస్

/ PRAJA VOICE

PRAJA VOICE ఇది ప్రజల గొంతుక

సంపుటి: 02 సంచిక: 45 ఎడిటర్: మేనం శ్యామ్ మంగళవారం 01-09-2026 పేజీలు: 10


# నిలగిరిలో రాజకీయ రణరంగం

- దాడి ప్రతిదాడులతో దద్దరిల్లిన జిల్లా కేంద్రం
- మంత్రి క్యాంపు కార్యాలయంపై బీజేపీ నిరసనతో మొదలైన ఉద్రిక్తత
- బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణుల యత్నం
- ఇరువర్గాల మధ్య రాళ్లదాడి
- పోలీసు కానిస్టేబుల్‌కు గాయం
- కాంగ్రెస్ శ్రేణులు వర్షిత్‌రెడ్డి ఇంటిపైనా దాడి
- కంచర్ల భూపాల్‌రెడ్డి పరామర్శ
- భారీగా పోలీసుల మోహరింపు
- మంత్రి క్యాంపు ఆఫీస్ పై దాడిని ఖండించిన కాంగ్రెస్ శ్రేణులు









**ప్రజావాయిస్, నల్లగొండ.** నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం రాజకీయ ఉద్రిక్తత తీవ్రస్థాయికి చేరింది. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద జరిగిన పరిణామాలకు నిరసనగా నల్లగొండలో బీజేపీ చేపట్టిన ఆందోళన క్రమంగా కాంగ్రెస్ బీజేపీ మధ్య దాడి ప్రతిదాడులకు దారితీసింది. శ్రీనగర్ కాలనీలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద ప్రారంభమైన నిరసన గడియారం సెంటర్, ఇందిరాభవన్, బీజేపీ కార్యాలయం పరిసరాలకు విస్తరించింది. చివరకు రాళ్లదాడి వరకు వెళ్లడంతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

**క్యాంపు కార్యాలయం వద్ద బీజేపీ ఆందోళన**

శ్రీనగర్ కాలనీలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి భారీ కటౌట్, ఫ్లెక్సీకి నిప్పంటించినట్లు సమాచారం. క్యాంపు కార్యాలయంపైకి కోడిగుడ్లు, టమాటాలు విసిరినట్లు కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద జరిగిన ఘటనకు నిరసనగానే తాము ఈ కార్యక్రమం చేపట్టినట్లు బీజేపీ నేతలు పేర్కొన్నారు. అయితే

మిగతా 2లో

## బాంబు బెదిరింపుతో ఎయిరిండియా విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్



- దమ్మం,ఢిల్లీ విమానాన్ని అహ్మదాబాద్‌కు మళ్లింపు
- బాత్రూమ్‌లోని టిష్యూ పేపర్‌పై 'బాంబు' అని రాత.. గాల్లోనే గుర్తించిన సిబ్బంది
- అప్రమత్తమైన పైలట్లు
- సాయంత్రం 4.30 గంటలకు అహ్మదాబాద్‌లో సురక్షితంగా ల్యాండింగ్
- 32 మంది ప్రయాణికుల తరలింపు
- విమానంలో విస్తృత తనిఖీలు
- బాంబు జాడ ఏదీ లేదు
- బెదిరింపు వెనుక ఎవరున్నారనే దానిపై దర్యాప్తు

2లో

## మీరా నన్ను విమర్శించేది.?


- వెయ్యి రోజుల పాలనపై బురదజల్లేందుకు అల్లరి మూకలు బయలుదేరాయి
- గత సర్కారు రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పను మా నెత్తిన పెట్టింది
- ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలిస్తున్నా.. నన్నే బెదిరిస్తున్నారు
- పాత బకాయిల కోసం ఇతర ఖర్చులు పక్కనపెట్టి రూ.600 కోట్లు చెల్లించాం
- పదేళ్లలో ఉద్యోగాలు భర్తీ చేయని బీఆర్ఎస్
- మా పాలనలో 72 వేల నియామకాలు



**ప్రజా వాయిస్,హైదరాబాద్:** వెయ్యి రోజుల పాలనలో ప్రభుత్వం విఫలమైందంటూ విమర్శలు చేస్తున్నది ఎవరు? మీరా నన్ను విమర్శించేది. అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వంపై బురదజల్లేందుకు కొన్ని అల్లరి మూకలు బయలుదేరాయని మండిపడ్డారు. తెలంగాణను ధనిక రాష్ట్రంగా అప్పగిస్తే.. గత ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని చెబుతూ.. అయినా ఉద్యోగులు తనను బెదిరిస్తున్నారని వ్యాఖ్యానించారు. సోమవారం అంబర్‌పేట,మూసారాంబాగ్ మధ్య మూసీ నదిపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని సీఎం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. విధ్వంసమైన తెలంగాణను తిరిగి అభివృద్ధి బాట పట్టించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

మిగతా 2లో

## బకాయిలైనా చెల్లించు.. అపాయింట్‌మెంట్ అయినా ఇవ్వు



- రేవంత్‌రెడ్డికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు బహిరంగ లేఖ
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో 8 లక్షల మంది విద్యార్థుల ఇబ్బందులు
- నిధులు విడుదల చేయకుంటే విద్యార్థులతో కలిసి సీఎంను కలుస్తాం
- 8 లక్షల మంది విద్యార్థుల లేఖలను ముఖ్యమంత్రికి అందజేస్తాం
- విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంటనే సమస్య పరిష్కరించాలని డిమాండ్

2లో

## వెలిగొండ నుంచి నీటి తరలింపుపై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు





2లో

- ఏపీ అడ్డగోలుగా కృష్ణా జలాలు తీసుకెళ్తున్నా.. రేవంత్ సర్కారు ఎందుకు మౌనం..?
- తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీరని ద్రోహం
- బేసిన్ ప్రాజెక్టులకు నీళ్లివ్వకుండా.. బేసిన్ వెలుపలికి తరలింపునకు అనుమతి ?
- భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఆయకట్టులు ఎండిపోతున్నా పట్టించుకోరా.?
- కేఆర్ఎంబీ ప్రేక్షకపాత్ర.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలి: హరీశ్‌రావు

## 'టాక్సిక్' మూవీ పై రాజాసింగ్ ఫైర్..!

- అశ్లీలత, డ్రగ్స్, హత్యలే తప్ప.. సమాజానికి ఉపయోగపడే సందేశమేది?
- సన్నివేశాలు నచ్చక సినిమా మధ్యలోనే బయటకొచ్చా
- యష్ కథల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలి.. చెడ్డపేరు వచ్చే ప్రమాదం
- 'ఇరుముడి'లో మంచి సందేశం ఉంది.. 'ఛావా' ధార్మిక విలువలను చాటింది
- హీరోలు సినిమాల ప్రభావాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి: రాజాసింగ్

2లో




## తెలంగాణ రాజకీయాల్లో త్వరలో కీలక మార్పులు

- ఆ మార్పులో నా పాత్ర కీలకం: రాజగోపాల్‌రెడ్డి
- మంత్రి పదవి ముఖ్యం కాదు.. రాజకీయ నాయకుల ఆలోచనా విధానం, వ్యవస్థ మారాలి
- డబ్బు కోసం రాజకీయాల్లోకి వచ్చిన వారు శాశ్వతంగా ఉండలేరు
- అవినీతి గ్రామీణ ప్రాంతాలకూ పాకింది.. పేదలకు న్యాయం ఎలా?
- ఫీజు రీయింబర్స్‌మెంట్ ఖర్చు కాదు.. యువతపై పెట్టుబడి
- వైఎస్సార్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చా.. ఆయన ఆశీర్వాదమే మా ఎదుగుదలకు కారణం



**ప్రజా వాయిస్,హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో రాబోయే రోజుల్లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆ మార్పులో తన పాత్ర కీలకంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో డబ్బు ప్రభావం పెరిగిపోతోందని, డబ్బు కోసమే రాజకీయాల్లోకి వచ్చిన వారు శాశ్వతంగా కొనసాగలేరని అన్నారు. డబ్బే కావాలనుకునేవారు వ్యాపారం చేసుకోవాలని వ్యాఖ్యానించారు.వైఎస్సార్‌సీపీ ఎన్ఆర్ఐ బృందం నిర్వహించిన ట్విట్టర్ స్పేస్‌లో పాల్గొన్న రాజగోపాల్‌రెడ్డి పలు అంశాలపై మాట్లాడారు. అవసరమైతే నిజాయితీపరులను అసెంబ్లీలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని.. రాజకీయ నాయకుల ఆలోచనా విధానం,

మిగతా 2లో

# నిలగిరిలో రాజకీయ రణరంగం

మొదటి పేజీ తరువాయి

ఈ నిరసన అనంతరం పరిస్థితి వేగంగా మారిపోయింది.

**బీజేపీ కార్యాలయం వైపు కాంగ్రెస్ శ్రేణులు**

మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ఘటనపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్ తదితరుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు గడియారం సెంటర్, ఇందిరాభవన్ వద్దకు చేరుకున్నారు.బీజేపీ కార్యాలయం వైపు వెళ్లేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట, వాగ్వాదం చోటుచేసుకున్నాయి. బీజేపీ కార్యాలయం వద్ద ఉన్న ఫ్లెక్సీలను కాంగ్రెస్ కార్యకర్తలు చించివేసినట్లు సమాచారం. దీంతో ఉద్రిక్తత మరింత పెరిగింది.

**రాళ్లదాడి..**
**పోలీసుకు గాయం**

ఇరువర్గాల మధ్య పరిస్థితి అదుపు తప్పడంతో రాళ్లు రువ్వుకున్నట్లు సమాచారం. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న పోలీసులపైకి కూడా రాళ్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ బాలకోటికి తలకు గాయమైనట్లు సమాచారం.పోలీసుకు గాయం కావడంతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. మంత్రి క్యాంపు కార్యాలయం, బీజేపీ కార్యాలయం, గడియారం సెంటర్, ఇందిరాభవన్ పరిసరాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. డీఎస్పీ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు.

**వర్షిత్‌రెడ్డి ఇంటిపైనా దాడి**

క్యాంపు కార్యాలయం ఘటనకు కొనసాగింపుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఇంటి వద్ద కూడా ఉద్రిక్తత చోటుచేసుకున్నట్లు బీజేపీ వర్గాలు ఆరోపించాయి. కాంగ్రెస్ కార్యకర్తలు తన ఇంట్లోకి వెళ్లి కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారని వర్షిత్‌రెడ్డి ఆరోపించారు. తన తల్లిపై మహిళ అని కూడా చూడకుండా దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏదైనా ఉంటే రాజకీయంగా తనను ఎదుర్కోవాలని, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడం పిరికిపంద చర్య అని వర్షిత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడికి నిరసనగానే మంత్రి కార్యాలయం వద్ద రాజకీయ నిరసన చేపట్టామని తెలిపారు.

**కంచర్ల భూపాల్‌రెడ్డి పరామర్శ**

వర్షిత్‌రెడ్డి కుటుంబంపై జరిగినట్లు ఆరోపణలు వచ్చిన ఘటనను బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. వర్షిత్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సంఘటన వివరాలను తెలుసుకున్నారు. మహిళ అని కూడా చూడకుండా వర్షిత్‌రెడ్డి తల్లిపై కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యం చేయడం సిగ్గుచేటని విమర్శించారు.అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని కంచర్ల ఆరోపించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం, ఇదేనా సోనియాగాంధీ నాయకత్వం అంటూ ప్రశ్నించారు. నల్లగొండలో దౌర్జన్యాలు, అక్రమాలకు తావులేదని హెచ్చరించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్ నేతల కఠిన హెచ్చరిక**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంపై బీజేపీ శ్రేణుల దాడిని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు తీవ్రంగా ఖండించారు.మంత్రి క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం ప్రజలపై దాడి చేయడమేనని వారు పేర్కొన్నారు. ఘటనకు బాధ్యులైన వారిపై, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డిపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

**అసలు నిజం తేలాల్సిందే**

నల్లగొండలో జరిగిన పరిణామాలు ఇప్పుడు రాజకీయ ఆరోపణలను దాటి పోలీసుల దర్యాప్తు వైపు మళ్లాయి. మొదట దాడికి దిగింది ఎవరు, ఎవరి చర్యకు ఎవరు ప్రతిచర్య చేశారు, ఫ్లెక్సీలను ఎవరు ధ్వంసం చేశారు, పోలీసులపై రాళ్లు ఎవరు విసిరారు, వర్షిత్‌రెడ్డి ఇంటి వద్ద అసలు ఏం జరిగింది అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.సీసీ కెమెరాల ఫుటేజీలు, వీడియోలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, ఇతర ఆధారాలను పరిశీలించి పోలీసులు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సి ఉంది. ఆరోపణలు చేసే రాజకీయ వేదికలకు మించి ఆధారాలే నిజాన్ని నిర్ధారించాలి.

**ప్రజల భద్రతే ముఖ్యం**

రాజకీయ నిరసన ప్రజాస్వామ్య హక్కే అయినప్పటికీ అది దాడులు, రాళ్లదాడులు, వ్యక్తుల ఇళ్లపై దౌర్జన్యాల స్థాయికి చేరితే ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది. పార్టీల మధ్య రాజకీయ పోరాటంలో పోలీసులు, సామాన్య ప్రజలు బలికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. అదే సమయంలో తమ శ్రేణులను అదుపులో ఉంచాల్సిన బాధ్యత కాంగ్రెస్, బీజేపీ నాయకత్వాలపైనా ఉంది.నల్లగొండలో సోమవారం జరిగిన ఘటన ఒక హెచ్చరికగా నిలిచింది. రాజకీయ పోరాటం హద్దులు దాటితే దాని ప్రభావం పార్టీలను దాటి ప్రజలపై పడుతుంది. అందుకే ఈ ఘటనలో అసలు దోషులు ఎవరో ఆధారాలతో తేల్చి, చట్టం ముందు నిలబెట్టాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. నల్లగొండలో రగిలిన రాజకీయ మంటలకు ఇక చట్టమే ముగింపు పలకాలి.

# కదులుతున్న బస్సులో కీచకుల ఘాతుకం.!

- ఢిల్లీలో మరో 'నిర్భయ' తరహా దారుణం.. బాలికపై డ్రైవర్, కండక్టర్ సామూహిక అత్యాచారం
- పరిచౌక్–కశ్మీరీగేట్ మధ్య 47 కి.మీ. ప్రయాణంలో ఘాతుకం
- కిటికీలకు తెరలు.. బయటకు కనిపించని దారుణం
- అచేతన స్థితిలో బాలికను బస్‌స్టాండ్‌లో వదిలేసిన నిందితులు
- డ్రైవర్ కుల్దీప్, కండక్టర్ సందీప్ అరెస్ట్




**ప్రజా వాయిస్,న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ పరిసరాల్లో కదులుతున్న బస్సే కామాంధుల అడ్డాగా మారింది. ప్రయాణికుల మధ్య తిరిగే ప్రజా రవాణాలో ఓ బాలికపై డ్రైవర్, కండక్టర్ కలిసి అత్యాచారానికి పాల్పడిన దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆగస్టు 4న జరిగిన ఈ ఘటన ఢిల్లీలో గతంలో సంచలనం సృష్టించిన నిర్భయ ఘటనను తలపిస్తోంది. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితులు డ్రైవర్ కుల్దీప్, కండక్టర్ సందీప్‌లను అరెస్టు చేశారు.

**బంధువుల ఇంటికి వెళ్తుండగా..**

మైన్పురి జిల్లాకు చెందిన బాలిక కుటుంబ సభ్యులతో గొడవ అనంతరం నోయిడాలోని బంధువుల ఇంటికి వెళ్లేందుకు బయలుదేరింది. గ్రేటర్ నోయిడాలోని పరిచౌక్ వద్ద ఢిల్లీ వైపు వెళ్తున్న ప్రైవేట్ స్లీపర్ బస్సు ఎక్కింది. అదే ఆమెకు ఊహించని విషాదానికి దారితీసింది.

**47 కిలోమీటర్ల ప్రయాణంలో..**

పరిచౌక్ నుంచి ఢిల్లీలోని కశ్మీరీగేట్ వరకు సుమారు 47 కిలోమీటర్ల ప్రయాణంలో డ్రైవర్, కండక్టర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. బస్సు కిటికీలకు తెరలు ఉండటంతో లోపల జరుగుతున్న దారుణం బయటివారికి కనిపించలేదు. కదులుతున్న బస్సులోనే ఈ ఘాతుకం జరగడం తీవ్ర కలకలం రేపుతోంది.

**అచేతనంగా బస్‌స్టాండ్‌లో..**

దాడి అనంతరం నిందితులు బాలికను కశ్మీరీగేట్ బస్‌స్టాండ్ వద్ద దింపేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అచేతన స్థితిలో ఉన్న ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందడంతో వారు అక్కడికి చేరుకుని ఆస్పత్రికి తరలించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**ఇద్దరు నిందితులు అరెస్ట్**

కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి డ్రైవర్ కుల్దీప్, కండక్టర్ సందీప్‌లను గుర్తించి అరెస్టు చేశారు. వారిని రిమాండ్‌కు తరలించారు. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. బస్సులో మరెవరైనా ఉన్నారా ఘటన సమయంలో నిందితులకు సహకారం అందిందా అనే కోణాల్లోనూ దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.






# 'టాక్సిక్' మూవీ పై రాజాసింగ్ ఫైర్..!

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** 'టాక్సిక్' సినిమాపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమాలో అశ్లీలత ఎక్కువగా ఉందని విమర్శించారు. స్నేహితులతో కలిసి సినిమాకు వెళ్లిన తాను.. కొన్ని సన్నివేశాలు చూసిన తర్వాత మధ్యలోనే బయటకు వచ్చానని తెలిపారు. సినిమా అంటే కేవలం వినోదం మాత్రమే కాదని.. సమాజానికి ఉపయోగపడే మంచి సందేశాన్ని కూడా అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. 'టాక్సిక్'లో డ్రగ్స్, హత్యలు, మహిళలను అసభ్యకరంగా చూపించే సన్నివేశాలు తప్ప.. సమాజానికి ఉపయోగపడే సందేశం పెద్దగా కనిపించలేదని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. భారీ సంఖ్యలో అభిమానులను కలిగి ఉన్న హీరోలు తమ సినిమాల ద్వారా సమాజంపై ఎలాంటి ప్రభావం పడుతుందో కూడా ఆలోచించాలని సూచించారు.

**ఇరుముడి'లో మంచి సందేశం**

ప్రముఖ నటుడు రవితేజ నటించిన 'ఇరుముడి' సినిమాను రాజాసింగ్ ఉదాహరణగా ప్రస్తావించారు. ఆ చిత్రంలో మంచి సందేశం ఉందని చెప్పారు. దైవ సంబంధమైన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చే సినిమాలు ప్రేక్షకులపై సానుకూల ప్రభావం చూపుతాయని అభిప్రాయపడ్డారు.

**'ఛావా'కు ప్రశంసలు**

'ఛావా' సినిమాను కూడా రాజాసింగ్ ప్రస్తావించారు. హిందూ ధర్మానికి సంబంధించిన పలు అంశాలను సినిమాలో చూపించారని.. ధార్మిక విలువలను కాపాడేలా కథను తెరకెక్కించారని పేర్కొన్నారు.

**యష్‌కు కీలక సూచన**

'టాక్సిక్' హీరో యష్‌కు రాజాసింగ్ పరోక్షంగా కీలక సూచన చేశారు. ఇలాంటి కథల్లో నటించడం వల్ల భవిష్యత్‌లో చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని.. సినిమాల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. హీరోలకు ఉన్న భారీ అభిమానగణాన్ని దృష్టిలో పెట్టుకుని.. వారి సినిమాలు సమాజంపై చూపే ప్రభావాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.

# తెలంగాణ రాజకీయాల్లో త్వరలో కీలక మార్పులు

మొదటి పేజీ తరువాయి

వ్యవస్థలో మార్పు రావడమే ముఖ్యమని స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా ప్రతి అంశంపై తాను మాట్లాడుతున్నది కూడా మార్పు కోసమేనని తెలిపారు.

**అవినీతి పల్లెలకూ పాకింది**

అధికారులు, రాజకీయ నాయకులు అవినీతికి పాల్పడుతుంటే పేదలకు న్యాయం ఎలా లభిస్తుందని రాజగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. అవినీతి గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించిందని ఆరోపించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

**ఒక చేత్తో రైతుబంధు.. మరో చేత్తో బెల్ట్‌షాపులా.?**

ప్రభుత్వ విధానాలపై కూడా ఆయన విమర్శలు చేశారు. ప్రభుత్వం ఒక చేత్తో రైతుబంధు వంటి పథకాల ద్వారా ప్రజలకు డబ్బులు ఇస్తూ.. మరో చేత్తో బెల్ట్‌షాపుల ద్వారా అదే సొమ్మును తిరిగి తీసుకోవడం సరికాదన్నారు. మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్‌షాపులను పూర్తిగా ఎత్తివేయించగలిగానని తెలిపారు. ప్రజలకు నష్టం కలిగించే చర్యలను ప్రభుత్వం ఇప్పటికైనా నిలిపివేయాలని కోరారు.

**వైఎస్సార్ అంటే ఎంతో అభిమానం**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపై తనకు ఎంతో అభిమానం ఉందని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పేదల కోసం వైఎస్సార్ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కార్యక్రమాలను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. వైఎస్సార్ రాజకీయ నాయకుడిగా కాకుండా కుటుంబ సభ్యుడిగా నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్న సమయంలోనూ తమ గ్రామంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. కోమటిరెడ్డి సోదరులు వైఎస్సార్ బృందానికి చెందినవారిగా గుర్తింపు పొందారని, తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ స్థాయిలో ఉండటానికి వైఎస్సార్ ఆశీర్వాదమే కారణమని చెప్పారు. వైఎస్సార్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఆందోళన**

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం క్రమంగా దుర్వినియోగం అవుతోందని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఈ పథకం కోసమే సరైన మౌలిక వసతులు లేకుండా ఇంజినీరింగ్ కళాశాలలు పుట్టుకొచ్చాయని విమర్శించారు. ప్రభుత్వం సమయానికి బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అప్పుల్లో ఉండటంతో బకాయిలు చెల్లించలేని పరిస్థితి ఉందన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వ ఖర్చుగా చూడొద్దని.. యువతపై పెడుతున్న పెట్టుబడిగా భావించాలని సూచించారు. సరైన పర్యవేక్షణ ఉంటే ఇది ఎంతో మంచి పథకమని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

# బకాయిలైనా చెల్లించు.. అపాయింట్‌మెంట్ అయినా ఇవ్వు

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం బహిరంగ లేఖ రాశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరిగా లేదని రామచందర్‌రావు విమర్శించారు. బకాయిలను వెంటనే చెల్లించి విద్యార్థులకు ఊరట కల్పించాలని కోరారు. విద్యార్థుల చదువులు, భవిష్యత్తుపై ప్రభావం చూపే అంశాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయరాదన్నారు.

**సీఎంను కలుస్తాం**

బకాయిలను విడుదల చేయకపోతే విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుస్తామని రామచందర్‌రావు స్పష్టం చేశారు. సుమారు 8 లక్షల మంది విద్యార్థులు రాసిన లేఖలను సీఎంకు అందజేస్తామని తెలిపారు. విద్యార్థుల సమస్యలను స్వయంగా వివరించేందుకు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరారు.

**వెంటనే పరిష్కరించాలి**

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులు, వారి కుటుంబాలకు ఉపశమనం కల్పించాలని కోరారు.

# బాంబు బెదిరింపుతో ఎయిరిండియా విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

**ప్రజా వాయిస్,అహ్మదాబాద్:** సౌదీ అరేబియాలోని దమ్మం నుంచి న్యూఢిల్లీకి బయలుదేరిన ఎయిరిండియా విమానంలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. విమానం గాల్లో ఉండగానే బాత్రూమ్‌లోని టిష్యూ పేపర్‌పై 'బాంబు' అని రాసి ఉన్నట్లు క్యాబిన్ సిబ్బంది గుర్తించారు. వెంటనే విషయాన్ని పైలట్లకు చేరవేయడంతో అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని అహ్మదాబాద్‌కు మళ్లించారు. దీంతో ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.సోమవారం సాయంత్రం సుమారు 4.30 గంటలకు విమానం అహ్మదాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానం దిగిన వెంటనే అందులోని 32 మంది ప్రయాణికులను భద్రతా కారణాలతో టెర్మినల్–2కు తరలించారు. అనంతరం అహ్మదాబాద్ పోలీసులు, భద్రతా బలగాలు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాయి.

**అనుమానాస్పద వస్తువులేవీ లేవు**

విమానంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినప్పటికీ ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని ఏసీపీ వి.ఎస్.యాదవ్ తెలిపారు. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని, వారికి టెర్మినల్–2లో వసతి కల్పించినట్లు వెల్లడించారు.

**ఎవరి పని.?**

టిష్యూ పేపర్‌పై 'బాంబు' అని రాసింది ఎవరు? అసలు బెదిరింపు ఉద్దేశం ఏమిటన్న దానిపై భద్రతా సంస్థలు దర్యాప్తు ప్రారంభించాయి. విమానంలో భద్రతా తనిఖీలు పూర్తిస్థాయిలో నిర్వహించి, బెదిరింపు వెనుక ఉన్న వ్యక్తిని గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# వెలిగొండ నుంచి నీటి తరలింపుపై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను తరలిస్తున్నా తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. నీటి కేటాయింపులు లేకున్నా, వరద జలాలు అందుబాటులో లేకున్నా వెలిగొండ ద్వారా బేసిన్ దాటి నీటిని తరలించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.సోమవారం ఎక్స్ వేదికగా ఆయన చేసిన పోస్టులో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు తీరుపైనా విమర్శలు చేశారు. తెలంగాణలో కృష్ణా బేసిన్ ప్రాజెక్టులు నీటి కోసం ఎదురుచూస్తుంటే.. ఏపీ మాత్రం బేసిన్ వెలుపలి ప్రాంతాలకు నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

**మన ప్రాజెక్టులు ఎండుతుంటే..**
**అక్కడికి నీళ్లా.?**

భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీరు అందక ఆయకట్టులు ఎండిపోతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జునసాగర్ కుడి కాల్వల తర్వాత ఇప్పుడు వెలిగొండ నుంచి కూడా నీటి తరలింపు జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు.

**రైతులకు అన్యాయం**

రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ జిల్లాలతో పాటు తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా జలాలను రాష్ట్రంలోని ప్రాజెక్టులకు మళ్లించాల్సిన ప్రభుత్వం.. ఏపీ నీటి తరలింపుపై మౌనం వహిస్తోందని ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కేఆర్ఎంబీ కూడా ప్రేక్షకపాత్ర పోషిస్తోందని మండిపడ్డారు.

**కిషన్‌రెడ్డి స్పందించాలి**

తెలంగాణ నీటి హక్కులను కాపాడాల్సిన వ్యవస్థలే మౌనం వహిస్తే రాష్ట్ర ప్రయోజనాలను ఎవరు కాపాడాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కేఆర్ఎంబీపై ఒత్తిడి తెచ్చి తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు నీటిని అందించడంతో పాటు ఆయకట్టుకు సాగునీరు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మీరా నన్ను విమర్శించేది.?

**బకాయిల భారం మాపైనే పడింది**

గత ప్రభుత్వం రూ.8 వేల కోట్ల పాత బకాయిలను తమ నెత్తిపై పెట్టి వెళ్లిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 నుంచి 61 ఏళ్లకు పెంచడంతో 2024 నుంచి రిటైరవుతున్న ఉద్యోగుల ఆర్థిక భారం తమ ప్రభుత్వంపై పడుతోందన్నారు. నెలకు సుమారు వెయ్యి మంది ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్నారని, ఒక్కో ఉద్యోగికి రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు చెల్లించాల్సి వస్తోందని చెప్పారు.రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల కోసం ఇతర ఖర్చులను పక్కనపెట్టి వంద రోజుల్లోనే రూ.600 కోట్లు చెల్లించామని తెలిపారు. పీఆర్సీ బకాయిలను కూడా తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఉద్యోగ సంఘాలను పలుమార్లు చర్చలకు పిలిచి వారి ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధరించామని పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఐదో తేదీలోపు జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు.

**ఆర్టీసీ కార్మికులను పట్టించుకోలేదు**

గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు చనిపోయినా కనీసం కన్నీటి చుక్క కార్చలేదని సీఎం విమర్శించారు. అప్పటి ఆర్టీసీ గౌరవ అధ్యక్షుడిగా ఉన్న హరీశ్‌రావు కూడా కార్మికుల సమస్యల నుంచి తప్పించుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చూసి తాను ఆశ్చర్యపోయానని రేవంత్‌రెడ్డి అన్నారు.

**కబ్జాలు చేసిందెవరో ప్రజలకు తెలియదా?**

బతుకమ్మ చీరల పంపిణీలోనూ కమిషన్లు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు తమ వెయ్యి రోజుల పాలనను ప్రశ్నిస్తున్నారా? అని సీఎం ఘాటుగా ప్రశ్నించారు. అంబర్‌పేట బతుకమ్మకుంటను ఆక్రమించింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఆక్రమణలను తొలగించి బతుకమ్మకుంటను తిరిగి ఆడబిడ్డలకు అందించామని చెప్పారు. ప్రజల ఆస్తులను కాపాడుతున్నది ఎవరు.. కబ్జాలు చేస్తున్నది ఎవరో ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు.

**72 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం**

హైదరాబాద్ వేగంగా విస్తరిస్తున్నా అందుకు అనుగుణంగా మౌలిక వసతులు పెరగడం లేదని సీఎం అన్నారు. నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు 'క్యూర్.. ఫ్యూర్.. రేర్' విధానంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. మూసీ వరదల్లో ప్రజలు



కొట్టుకుపోయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, పదేళ్లు అధికారంలో ఉన్న వారు మూసారాంబాగ్ వంతెనను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. అంబర్‌పేటలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా నిర్మించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టిందన్నారు. పదేళ్లలో గ్రూప్–1, 2, 3, 4తో పాటు డీఎస్సీ ఉద్యోగాలను భర్తీ చేయలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం నియామక ప్రక్రియలు చేపట్టి మొత్తంగా 72 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

**పదేళ్ల తర్వాత జీహెచ్‌ఎంసీకి కొత్త లోగో**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు పదేళ్ల తర్వాత కొత్త లోగోను తీసుకొచ్చారు. సోమవారం మూసారాంబాగ్‌లో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల నూతన లోగోలను ఆవిష్కరించారు. నగర విస్తరణకు అనుగుణంగా పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే కార్పొరేషన్ల విభజన, కొత్త గుర్తింపులు తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

GHMC GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
CMC CYBERABAD MUNICIPAL CORPORATION
MMC MALKAJGIRI MUNICIPAL CORPORATION



## భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మునిసిపల్ ఛైర్ పర్సన్

- సానుభూతి వ్యక్తం చేసిన ఆడువాలా జ్యోతి - లక్ష్మణ్

**ధర్మపురి, ఆగష్టు 31 (ప్రజా వాయిస్) :** జగిత్యాల జిల్లాలోని రాయికల్ పట్టణ మునిసిపల్ ఛైర్మన్ కట్కం రవి తల్లి లక్ష్మి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా సోమవారం రోజు సాయంత్రం వేళలో.. వారి కుటుంబ సభ్యులను జగిత్యాల మాజీ మునిసిపల్ ఛైర్ పర్సన్ ఆడువాలా జ్యోతి – లక్ష్మణ్ పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, జగిత్యాల పట్టణ మాజీ మునిసిపల్ ఛైర్మన్ గిరి నాగ భూషణం, మాజీ కౌన్సిలర్ వీర బత్తిని శ్రీనివాస్, కోక్కుల రమేష్ లతో పాటు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వలస కూలికి 50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి

- వలస కార్మిక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్



**ప్రజా వాయిస్ మంథని** మండలం అడవి సోమనపల్లి గ్రామం సమీపంలో సోమవారం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ కూలి చెరువులో పడి ప్రమాదశత్తు చోటు భయ్యన్ అనే వలస కార్మికుడు మృతి చెందడం జరిగింది. జార్ఖండ్ రాష్ట్రం నుండి కాంట్రాక్టర్ కార్మికులను తీసుకొచ్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. కాంట్రాక్టర్ తమ పనుల కోసం కార్మికులను తీసుకొచ్చి పని చేయిస్తున్నాడు. కాంట్రాక్టర్ బాధ్యత వహిస్తూ మృతుడి కుటుంబానికి 50 లక్షలు పరిహారం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వలస కార్మికుల చట్టన్ని మంథని నియోజకవర్గంలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ అధికారులు పటిష్టంగా అమలు చేసి మృతుని కుటుంబానికి లేబర్ డిపార్ట్మెంట్ తరఫున భీమా కల్పించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ , కెవిపిఏఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్యలు కోరారు.

## చెట్ల కొమ్మలతో పాదచారులకు ఇబ్బందులు

- 4 రోజులుగా రోడ్డు పక్కనే పడేయడంతో తీవ్ర అవస్థలు
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



**ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో రాజీవ్ రహదారిని ఆనుకుని చెట్ల కొమ్మలు నరికి రోడ్డు పక్కన పడేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాదచారులు, తమ వ్యాపార సముదాలకు అడ్డుగా వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా కొమ్మలను తొలగించకుండా అలాగే వదిలేయడంతో రహదారి పక్కన నడిచే వారికి ఇబ్బందిగా మారింది.రోడ్డు పక్కనే పెద్దఎత్తున చెట్ల కొమ్మలు నిలిపి ఉంచడంతో పాదచారులు రహదారిపైకి వచ్చి నడవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వాహనాల రాకపోకల మధ్య ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రహదారి పక్కన పడేసిన చెట్ల కొమ్మలను వెంటనే తొలగించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. నాలుగు రోజులుగా సమస్య ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై "ఇక ఎవరు చర్యలు తీసుకోవాలి?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## భయాందోళనలతో విద్యార్థుల చదువులు

- శిలావస్థలో ఉన్న పాఠశాలల పైపు కన్నీటి చూడండి అధికారులు
- విద్యా వ్యవస్థ అధికారులపై ఆవేదన వ్యక్తం చేసిన గ్రామ సర్పంచ్ నిర్మల



**ప్రజా వాయిస్ తలకొండపల్లి :**రంగా రెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పరిధిలోని రాంపూర్ గ్రామంలోనీ ప్రైమరీ స్కూలు లో ఉన్నటువంటి గదులలోకి, శిథిలావస్థలో ఉండడంతో ఇక్కడికి పాము రావడం జరిగిందనీ గ్రామ సర్పంచ్ కి తెలియజేయడం జరిగింది. తాను వెంబడే ప్రైమరి స్కూల్ కి వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా స్కూల్ భవనం ఎన్నో ఏళ్లుగా శిథిలా వ్యవస్థకు గురి కావడం జరిగింది. ఇట్టి గదిలలోకి పాములు,తేళ్లు,మరియు బండ చిలుకలు అనే విషపురుగులు రావడం జరుగుతుంది. అని గతంలో కూడా ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయురాలు మరియు అంగన్వాడీ టీచర్స్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల–శ్రీశైలం యాదవ్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది.. సర్పంచ్ గారు ఈ సమస్యపై మండల అధికారులకు ఎన్నోసార్లు విన్నపించుకున్నా కూడా మండల అధికారులు పట్టించుకోవడంలేదని రాంపూర్ గ్రామ సర్పంచ్ గారు మండల విద్యా వ్యవస్థ అధికారులపై ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి సమస్యలపై, మరియు స్కూల్లో చిన్న చిన్న విద్యార్థులు చదువుకుంటున్నారు. వారికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇప్పటికైనా తలకొండపల్లి విద్యా వ్యవస్థ అధికారులు వెంటనే స్పందించి, శిథిలా వ్యవస్థకు గురైన బిల్డింగును కూల్చి వేయడానికి పర్మిషన్ ఇచ్చి ఇట్టి సమస్యను పరిష్కరించగలరని సర్పంచ్, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం–యాదవ్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పావని, అంగన్వాడీ టీచర్స్ పద్మ, లక్ష్మీదేవి, ఆయాలు: సునీత, నాగమణి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ దాష్టీకానికి నిరసన..కోదాడ బంద్ సక్సెస్

- బాధితులపై దాడిని ఖండిస్తూ బీఆర్ఎస్ ఆందోళన
- స్వచ్ఛందంగా మూతపడిన దుకాణాలు, విద్యాసంస్థలు
- వందలాదిమందితో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ బైక్ ర్యాలీ
- సీఐని తొలగించాలంటూ నినాదాలు



**ప్రజా వాయిస్,కోదాడ:** పట్టణ సీఐ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కోదాడ పట్టణ బంద్ సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. బంద్‌కు పట్టణంలోని వర్తక, వ్యాపార వర్గాలు, విద్యాసంస్థల నిర్వాహకులు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించి తమ దుకాణాలు, సంస్థలను మూసివేశారు. బాధితులపై దాడికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పట్టణ సీఐ శివశంకర్ నాయక్‌ను వెంటనే తొలగించాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు.ఇటీవల మున్సిపల్ అధికారులు ముందస్తు సమాచారం లేకుండా డబ్బా కొట్టును తొలగించారని నిరసిస్తూ యజమానురాలు గంధం కనకమ్మ, ఆమె కుమార్తెలు, తమ్ముడు మాదాల ఉపేందర్ ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ విచక్షణారహితంగా దాడి చేశారంటూ బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ ఘటనకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేతృత్వంలో బంద్‌కు పిలుపునిచ్చారు.

### నల్లజెండాలతో బైక్ ర్యాలీ

అశోక్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నివాసం నుంచి వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు నల్లజెండాలు, గులాబీ జెండాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా శ్రీరంగాపురం, ఖమ్మం క్రాస్‌రోడ్డు, బస్టాండ్, పోలీస్‌స్టేషన్ మీదుగా రంగా థియేటర్ చౌరస్తాకు చేరుకుంది. అక్కడి నుంచి హుజూర్‌నగర్ ప్రధాన రహదారి మీదుగా తిరిగి హైదరాబాద్ ప్రధాన రహదారిలో ప్రయాణించి ఖమ్మం క్రాస్‌రోడ్డుకు చేరుకుంది. ఈ సందర్భంగా దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు సహకరించాలని వ్యాపారులను కోరుతూ నాయకులు ర్యాలీ నిర్వహించారు.

### సీఐని తొలగించాలి




సామాన్యులు, బాధితులపై దాడులకు పాల్పడే పోలీసు అధికారుల తీరును సహించబోమంటూ బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. సీఐని వెంటనే విధుల నుంచి తొలగించాలంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో ప్రధాన రహదారులు మార్మోగాయి. బంద్‌ను విజయవంతం చేసిన వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థల నిర్వాహకులకు, పట్టణ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బట్టు శివాజీ, జానకిరామాచారి, శ్రీనివాస్, నాగయ్య, పాషా, టి.రమేష్, కోలా ఉపేందర్, రామయ్య, ప్రదీప్, నర్సిరెడ్డి, దేవబత్తిన సురేష్, ఆంజనేయులు, మహేష్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, పొట్ట కిరణ్‌కుమార్, శీలం సైదులు, నయీమ్, చీమ నరేష్, ఉపేందర్‌గౌడ్, భాగ్యమ్మ, కరీముల్లా, కాసాని మల్లయ్యగౌడ్, మధుసూదన్‌రెడ్డి, దేవల నాయక్, బాబు, జానీ పాషా తదితరులు, వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వినతి పత్రాలు ఇచ్చిన స్పందించని వైద్యాధికారులు

- వైద్య సిబ్బంది లేక పేదలకు వైద్యం అందడం లేదు
- బెజ్జంకిలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి
- బెజ్జంకి, తోటపల్లి పి హెచ్ సి సెంటర్లలలో ఖాళీగున్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్

**ప్రజా వాయిస్, బెజ్జంకి:** బెజ్జంకి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేయాలని బెజ్జంకి, తోటపల్లి పిహెచ్‌సి లలో సిబ్బందిని నియమించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేసి తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు.. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బెజ్జంకి మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ బెజ్జంకి మండలంలో బెజ్జంకి, తోటపల్లి రెండు పీహెచ్ సెంటర్లు ఉండగా మరో రెండు సెంటర్లలో సరైన సిబ్బంది లేక వైద్యం కోసం వస్తున్న రోగులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బెజ్జంకి పి.ఎస్సిలో సూపర్వైజర్, ముగ్గురు స్టాఫ్ నర్సులు, నలుగురు ఏఎన్ఎంలు ఖాళీలు ఉన్నాయని, ఆయుష్ కు సంబంధించిన ఇద్దరు అధికారులను కూడా సిద్దిపేటకు డిప్యుటేషన్ చేశారన్నారు. తోటపల్లి సెంటర్లో ఒక ఫార్మాసిస్టు, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిని నియమించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారికి కూడా ఇంతకుముందే వినతి పత్రం అందజేశామని ఇప్పటికి వారు కూడా స్పందించడం లేదని, వెంటనే సిబ్బందిని నియమించాలన్నారు. బెజ్జంకి మండలంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించాలని మెరుగైన వైద్య సేవలు పేద ప్రజలకు అందించాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని కోరుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయికృష్ణ, సంఘ ఎల్లయ్య, బోనగిరి లింగం, బోనగిరి పర్శరాములు , కుంట సత్తయ్య, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

- గ్రీవెన్స్ లో సిపిఎం వినతి

**జూలూరుపాడు, ప్రజా వాయిస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల, పడమట నర్సాపురంలోని గిరిజన బాలికల ఉన్నత పాఠశాల లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం మండల పార్టీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో ఎంపీడీవో రవికి వినతి పత్రం అందజేసి సమస్యలు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రి, గిరిజన బాలికల వసతి గృహం ను సిపిఎం బృందం పరిశీలించి సమస్యలను గుర్తించటం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెరిగినందున వైద్యశాలను 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని, సిబ్బంది కొరత ఉన్నందున తక్షణమే సిబ్బందిని నియమించాలని కోరారు. అదేవిధంగా పడమట నర్సపురంలోనీ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తగినన్ని బాత్రూమ్స్ లేవని, జనరేటర్ లేదని, గుట్ట దగ్గరలో ఉండడం వలన విద్యార్థులకు విష సర్పాల నుండి అపాయం పొంచి ఉన్నందున తగిన భద్రత ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి, ఓడల వెంకటేశ్వర్లు, బోడ అభిమిత్ర, గడిదేసి కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.








## ఖర్గే పై కులవివక్షకు పాల్పడిన వారిపై SC/ST అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి

- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వరంగల్ సీపీని కలిసి కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ వినతి

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** హైదరాబాద్‌లో చోటుచేసుకున్న కులవివక్షకు సంబంధించిన ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు.హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు ఆరూరి సాంబయ్య , వరంగల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తదితరులు సీపీ ని కలిసి, కులం పేరుతో అవమానించడం, వివక్ష చూపడం వంటి చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా.డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన గౌరవం కల్పించిందని, కులం ఆధారంగా ఒక వ్యక్తిని అవమానించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఇటువంటి ఘటనలను సాధారణ రాజకీయ వివాదాలుగా చూడకుండా, సమగ్రంగా విచారణ జరిపి బాధ్యులపై SC/ST (ప్రివేన్షన్ అఫ్ అట్రోసిటీస్ ) Act కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

### బీజేపీ–ఆర్ఎస్ఎస్ కుల, మత రాజకీయాలను విడనాడాలి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా కులవివక్ష, అంటరానితనం వంటి ఆలోచనలు కొనసాగడం అత్యంత బాధాకరమని డాక్టర్ రామకృష్ణ అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.ప్రజలకు ఉద్యోగాలు, విద్య, అభివృద్ధి, సామాజిక న్యాయం గురించి సమాధానం చెప్పాల్సిన బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ప్రజల మధ్య కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం మనకు సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం అనే విలువలను అందించిందని, వాటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు."కులం పేరుతో ఎవరినైనా అవమానించడం రాజ్యాంగ విరుద్ధం. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యనైనా కాంగ్రెస్ పార్టీ చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటుంది. కులవివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది" అని డాక్టర్ రామకృష్ణ స్పష్టం చేశారు.బాధితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ తరఫున పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు చిరంజీవి, అశోక్, శ్వేతా, రవి, రాజభద్రేయ్యా, రాజు తదితరులు పాల్గొన్నారు.



## రూ.1.05 కోట్ల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

- ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి అండ.
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా రూ.1.05 కోట్ల చెక్కుల పంపిణీ.
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలి.
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**ప్రజా వాయిస్ /పాలకుర్తి** /ఆగస్టు 31 పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (CM Relief Fund) ద్వారా మంజూరైన రూ.1.05 కోట్ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాల నుంచి వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందడంపై లబ్ధిదారులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేట్ కంపెనీకి వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం

- మున్సిపల్ నిధులతో కోటి 80 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం
- కాలనీలలో రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న పట్టణవాసులు
- మంత్రి సిఫారసుతోనే రోడ్డు మంజూరు

**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** జోగిపేట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కనీసం రోడ్లు సక్రమంగా లేని కారణంగా ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కానీ ఇక్కడి ప్రజాప్రతినిధులు మాత్రం కాలనీ ప్రజల కంటే పరిశ్రమకు వెళ్లే దారి ముఖ్యమనుకున్నారేమో.. మున్సిపల్ నిధుల నుంచి కోటి 80 లక్షలు విడుదల చేసి సుమారు రెండు కిలోమీటర్ల మేర డబుల్ లైన్ సిసి రోడ్డు వేశారు. ఇవే నిధులతో జోగిపేట – ఆందోల్ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు 20 రోడ్ల వరకు వేసే అవకాశం ఉంటుంది. ఎందుకంటే కాలనీలలో సగటున మూడు మీటర్ల వెడల్పుతో సిసి రోడ్డు నిర్మాణం చేస్తారు. ఆ లెక్కన 20 రోడ్ల వరకు వేసే అవకాశం ఉండేది. కానీ పరిశ్రమకు వెళ్లే దారిలో మాత్రం 8 మీటర్ల వెడల్పుతో రెండు కిలోమీటర్ల వరకు రెండు వాహనాలు వెళ్లేలా సిసి రోడ్ వేశారు. అప్పటికప్పుడే పరిశ్రమ నిర్మాణం కావడం... ఆ పరిశ్రమను వెనువెంటనే మంత్రి దామోదర్ ప్రారంభించడం... మూడు నెలల్లోనే సిసి రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు చేసి శర వేగంగా పనులు పూర్తి చేశారు. గత రెండు మూడేళ్ల క్రితం రోడ్ల నిర్మాణంకు గాను ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన కాంట్రాక్టర్లు నేటికీ ఆ రోడ్ల పనులను పూర్తి చేయలేకపోతున్నారు. అసంపూర్తిగా ఉన్న రోడ్లు పై మంత్రి అధికారులను ఎందుకు అడగలేకపోతున్నారు... నిధులు మంజూరైన పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ఇంతవరకు సమీక్ష నిర్వహించిన సందర్భాలు ఎక్కడ కనిపించలేదు. మునిపల్లి మండలం నుంచి బుసరెడ్డి పల్లి వరకు బీటీ రోడ్ నిర్మాణం కోసం గత మూడు ఏళ్ల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో నాటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతో కాంటాక్ట్ దక్కించుకున్న సంస్థ పనులు ప్రారంభించింది. అంతలోపే ఎన్నికల కోడ్ రావడంతో అర్ధాంతరంగా పనులను వదిలేసి వెళ్లిపోయారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. స్థానిక శాసనసభ్యులు మంత్రిగా ఉన్నారు. కానీ మూడేళ్లుగా ఈ రోడ్డు పనులు ఎందుకు పూర్తి కావడం లేదని అడిగిన పాపన పోలేదు. సంగుపేట నుంచి పోచారం వరకు కూడా ఇదే పరిస్థితి. అంటే మంత్రి తనకు అనుకున్న వారికోసం రాత్రి రాత్రి రోడ్లు వేయించగలుగుతారు.. ప్రజలకు అవసరాలు పడే రోడ్లను మాత్రం పట్టించుకోరు అన్నది దీన్ని బట్టి స్పష్టం అవుతుంది. జోగిపేట మున్సిపల్ సమీపంలోని పోసన్ పల్లి గ్రామ సమీపంలో ఓ లిక్కర్ పరిశ్రమ ఏర్పాటు చేశారు.( ఇందులో మంత్రి బంధువులు కూడా పెట్టుబడి పెట్టారని ఆరోపణలు ఉన్నాయి ) అందుకే పరిశ్రమ వరకు సిసి రోడ్డు వేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



## రూ. 11 వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు
- పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు తక్షణమే చెల్లించాలి
- దినేష్ పటేల్

**పెద్ద శంకరంపేట, ప్రజా వాయిస్:** రాష్ట్రంలో విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినేష్ పటేల్ డిమాండ్ చేశారు. సుమారు రూ.11 వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో జాప్యం చేయడంతో కళాశాలల నిర్వహణపై ఆర్థిక భారం పెరగడంతో పాటు, విద్యార్థులపై కూడా ఫీజుల భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.నిధుల విడుదలలో జాప్యమెందుకు?విద్యార్థుల విద్యకు సంబంధించిన నిధుల విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని దినేష్ పటేల్ అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు సకాలంలో అందకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్య కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెండింగ్ బకాయిలను త్వరితగతిన విడుదల చేసి విద్యార్థులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలువిద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఏబీవీపీ ఆధ్వర్యంలో తదుపరి కార్యాచరణ చేపడతామని దినేష్ పటేల్ హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల నిధులను విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అజయ్, గణేష్, కార్తీక్, రమేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.





## బుదేరా మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పురుగుల అన్నం

- బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్

**జా వాయిస్,సంగారెడ్డి :** అందోల్ నియోజకవర్గం మునుపల్లి మండల పరిధిలోని బుదేరాలో గల మహిళా డిగ్రీ కళాశాలలో గత నెల రోజులుగా విద్యార్థులకు అందిస్తున్న అన్నంలో పురుగులు వస్తున్నాయని ఆరోపిస్తూ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ వెంటనే కళాశాలకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ గత నెల రోజులుగా విద్యార్థులకు పురుగులు పట్టిన అన్నం అందిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేయడం అత్యంత దారుణమని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కళాశాల యాజమాన్యంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యమంత్రి ఇలాంటి పురుగులు ఉన్న అన్నం తింటారా? పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వ కళాశాలకు వస్తే వారికి కనీసం నాణ్యమైన భోజనం కూడా అందించలేని పరిస్థితి ఎందుకు వచ్చింది?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.విద్యార్థులకు కళాశాలలో డ్రైనేజీ సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నాయని, అపరిశుభ్ర వాతావరణం కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, కళాశాలలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిన ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, కళాశాల ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు రమేష్ యాదవ్ తెలిపారు.విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ వారి పక్షాన పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునిపల్లి మండల అధ్యక్షులు నరేష్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీగోడకూలిన పట్టించుకోనిపాలకవర్గం

**ప్రజావాయిస్ ఎల్లారెడ్డిపేట**/ సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామం పంచాయతీ ప్రహరీగోడ ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు పది రోజులు గడుస్తున్న పట్టించుకోని పాలకవర్గం గ్రామపంచాయతీ ప్రహరీ గోడ కూలిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం దీనిపై అధికారులు మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం వెంటనే చర్యలు చేపట్టి ప్రహరీ గోడను రిపేర్ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.





## ఉపాధ్యాయురాలు అరుణ సేవలు చిరస్మరణీయం

- జడ్.పీ.హెచ్.ఎస్. ప్రధానోపాధ్యాయుడు మల్లేశం

**మోమిన్ పేట్/మోమిన్‌పేట్:**వెల్చాల్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహించిన అరుణ పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఘనంగా సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్.పీ.హెచ్.ఎస్. ప్రధానోపాధ్యాయుడు మల్లేశం మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికీ సహజమేనని, అయితే విధి నిర్వహణలో విద్యార్థులు, గర్భిణులు, బాలింతలకు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. గ్రామంలో అరుణ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మున్నూరు విఠల్, నాయకులు ఎం. మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ రమేష్, బీఆర్ఎస్ బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బి. కృష్ణయ్య, యువ నాయకుడు నరహరి, నర్సింలు, మాధవరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పుష్పలత, వైష్ణవి, వివిధ గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోసపూరిత హామీలపై బీఆర్ఎస్ సమరశంఖం

- సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు
- మిర్యాలగూడలో 3న కేటీఆర్ నేతృత్వంలో రైతు సదస్సు
- కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలి
- ధర్నా ప్రాంతాన్ని పరిశీలించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి
- హాజరైన మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పని విజయసింహ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి.

**ప్రజా వాయిస్,మిర్యాలగూడ:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమైంది. సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 420 హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయడంతో పాటు వాటిపై ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న నిరసనల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 3న మిర్యాలగూడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న ధర్నా, రైతు సదస్సు ప్రాంతాన్ని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ వంటేద్దు నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో మిర్యాలగూడలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా సమీకరించేలా ఏర్పాట్లు చేస్తున్నాయి.




## నల్లగొండ జిల్లా ఫోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు!

- పోక్సో కేసు నిందితుడికి 10 ఏళ్ల జైలుశిక్ష.. 5వేల జరిమానా 7 లక్షల పరిహారం...
- ఏళ్ల తరబడి కొనసాగిన కేసు విచారణకు న్యాయస్థానం తీర్పుతో ముగింపు...
- బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు FIR నంబర్ 97/2020 నమోదు

**ప్రజా వాయిస్ /నల్గొండ క్రైమ్:** నల్లగొండ జిల్లా డిండి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఫోక్స్ అత్యాచారం కేసులో నిందితుడికి నల్లగొండ ఫాస్ట్ ట్రాక్ కోర్టు శిక్ష విధించింది. డిండి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 97/2020గా నమోదైన కేసుకు సంబంధించి SC ఫోక్స్ No.101/2021 కేసుపై సోమవారం 31-08-2026 నాడు నల్లగొండలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఫర్ రేప్ అండ్ ఫోక్స్ యాక్ట్ కేసులు న్యాయమూర్తి తీర్పు వెలువరించారని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.కేసు వివరాల ప్రకారం.డిండి మండలంలోని ప్రతాప్‌నగర్ గ్రామానికి చెందిన ముదావత్ మల్లేష్, తండ్రి పర్వతాలు, వయస్సు 23 సంవత్సరాలు, ఆటో డ్రైవర్పై డిండి పోలీస్ స్టేషన్‌లో IPC సెక్షన్ 376(2), 506 మరియు POCSO Act-2012లోని సెక్షన్ 5 r/w 6 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి సేకరించిన ఆధారాలు, సాక్ష్యాలను కోర్టులో సమర్పించడంతో పాటు, ప్రాసిక్యూషన్ తరపున నిందితుడిపై అభియోగాలను సమర్థవంతంగా నిరూపించారు. కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడిని IPC సెక్షన్ 376(2) కింద దోషిగా నిర్ధారించింది. నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష (RI) విధించింది.రూ.5,000/- జరిమానా విధించింది.జరిమానా చెల్లించని పక్షంలో మరో 3 నెలల సాధారణ కారాగార శిక్ష (SI) అనుభవించాల్సి ఉంటుంది.బాధితురాలికి రూ.7,00,000/- పరిహారం అందించాలని ఆదేశించింది.ఈ కేసులో దర్యాప్తు అధికారులు డిండి పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎం. రాములు (HC-1887) మొదటి దర్యాప్తు అధికారిగా, డిండి సీఐ డి. వెంకటేశ్వర్లు రెండవ దర్యాప్తు అధికారిగా విధులు నిర్వహించారు.కేసు విచారణలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు. అలాగే భరోసా సెంటర్ లీగల్ ఆఫీసర్ ఎం. కల్పన బాధితురాలికి అవసరమైన న్యాయ సహకారం అందించారు.కేసు కోర్టు డ్యూటీ నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ కె. కృష్ణ (HC-2165), పి. లింగయ్య (PC-3795), లైజన్ అధికారులుగా హెడ్ కానిస్టేబుల్ పి. నరేందర్ (HC-2053), పి.సి. ఎన్. మల్లికార్జున్ (PC-3224) సమన్వయంతో విధులు నిర్వహించారు.ప్రస్తుతం డిండి ఎస్ఐ చి. బాలకృష్ణ, డిండి సీఐ కె. బీసన్న కేసు సంబంధిత కోర్టు ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా పొక్స్ మహిళలు మరియు బాలికలపై నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తు, కోర్టు విచారణ ప్రక్రియలను సమర్థవంతంగా కొనసాగిస్తూ, నిందితులకు శిక్షలు పడేలా పోలీస్ శాఖ కృషి చేస్తోంది.ఈ కేసు దర్యాప్తులో అప్పటి SHO ఎం రాములు, అప్పటి CI డి వెంకటేశ్వర్లు, ప్రస్తుత SHO సిహెచ్ బాలకృష్ణ, ప్రస్తుత CI కే బీసన్న, CDO పి లింగయ్య, భరోసా లీగల్ ఆఫీసర్ మామిడి కల్పన తదితరులు సహకరించారు..





# రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదు.. రియల్ హీరో రేవంత్ రెడ్డి

- గాదరి కిషోర్ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- దాచారం సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం డిమాండ్

**ప్రజా వాయిస్,మోత్కూరు:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని.. ప్రజల కోసం పనిచేస్తున్న రియల్ హీరో అని దాచారం గ్రామ సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం అన్నారు. సోమవారం దాచారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.రేవంత్‌రెడ్డి గతంలో జైలుకు వెళ్లినా భయపడకుండా 2021 జూలై 7న పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారని, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 32 నెలల్లో వ్యవసాయ రంగానికి భారీగా నిధులు కేటాయించిందన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీతో 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు లబ్ధి చేకూర్చిందని పేర్కొన్నారు.రైతు భరోసా, ధాన్యానికి బోనస్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పేదల ఇళ్ల నిర్మాణానికి ఆర్థికసాయం, ఉచిత సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలతో పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా సంబోధించడం రెండుసార్లు తుంగతుర్తి ఎమ్మెల్యేగా గెలిచిన గాదరి కిషోర్‌కుమార్‌కు తగదని జ్యోతి వీరేశం అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ భీమానబోయిన అవిలయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సూరారం నవీన్, మాజీ ఉపసర్పంచ్ మంగపండ్ల ధనమ్మ మల్లయ్య, వార్డు సభ్యులు మరి విఘ్నేశ్వరి, అంతటి సబిత, ఇట్టబోయిన కృష్ణ, సూరారం పరశురాములు, తాటిపాముల మహేందర్, జాల ప్రసాద్, సూరారం యాదయ్య, సూరారం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ కేబినెట్‌లో మంత్రులకు స్వేచ్ఛేది.?

- శాఖలపై మంత్రులకే పూర్తి అధికారం ఇవ్వాలి: సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని
- స్వేచ్ఛ లేకపోతే లేని సమస్యలు తెరపైకి వస్తాయి
- ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని హెచ్చరిక
- సీఎంపై వ్యక్తిగత విమర్శలు సరికాదు
- విధానపరమైన విమర్శలకే పరిమితం కావాలి
- కోటి ఎకరాల భూములు నిషేధిత జాబితాలోనా?
- రైతుల అవస్థలపై ప్రభుత్వ అలసత్వం



**ప్రజా వాయిస్,హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనా తీరుపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి కేబినెట్‌లోని మంత్రులకు పూర్తిస్థాయి స్వేచ్ఛ లేదని అన్నారు. మంత్రులకు వారి శాఖలపై పూర్తి అధికారం, హక్కులు కల్పించాలని సూచించారు. మంత్రులకు తగిన స్వేచ్ఛ ఇవ్వకపోతే రానున్న రోజుల్లో లేని సమస్యలు తెరపైకి వచ్చి ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

## సీఎంపై వ్యక్తిగత విమర్శలు సరికాదు


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కొండా సుశ్మిత చేసిన వ్యాఖ్యలను కూనంనేని తప్పుపట్టారు. రాజకీయాల్లో విధానపరమైన విమర్శలు ఉండాలి తప్ప.. వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలు అంశాలకే పరిమితం కావాలని సూచించారు.

## భూ సమస్యలపై అసంతృప్తి

రాష్ట్రంలో భూ సమస్యలపైనా కూనంనేని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటి ఎకరాల భూములను నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం అలసత్వం వీడి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను తక్షణమే పరిష్కరించి రైతులకు, ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు.

# చేయూతకు మరో '15' రోజులు..!

- పింఛన్ల కోసం దరఖాస్తు గడువు పొడిగింపు
- సెప్టెంబర్ 15 వరకు అవకాశం
- ఆగస్టు 31తో ముగియాల్సిన గడువును పెంచిన ప్రభుత్వం
- అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచన


GOVERNMENT OF TELANGANA
SOCIETY FOR ELIMINATION OF RURAL POVERTY (SERP)
RURAL DEVELOPMENT DEPARTMENT
#5-9, 3rd Floor, BRKR Bhavan, Secretariat Road, Adarshnagar, Hyderabad-63

CIRCULAR

No. 131/SERP/SSP/NEW SANCTONS/2026-2 Dt.31-08-2026

Sub:- SERP Telangana – Cheyutha Social Security Pensions – Sanction of New Pensions to specified categories in Phase-1 – Extension of date for receipt of applications – Reg.

Ref:- 1. This office Circular No. 131/SERP/SSP/NEW SANCTIONS/2026 dt. 10-08-2026.
2. Meeting convened by the CEO SERP with Civil Society Organization dt. 31-08-2026.

-oOo-

Vide the reference 1st cited, the process for sanction of new pensions under the Cheyutha Pension Scheme has been initiated, and applications were permitted to be received up to 31-08-2026.

Further, in order to facilitate all eligible and vulnerable persons to submit their applications, the last date for receipt of applications under the Cheyutha Pension Scheme is hereby extended up to 15-09-2026. The District Collectors are requested to take necessary action accordingly and ensure wide dissemination of the extended date among the eligible beneficiaries.

CHIEF EXECUTIVE OFFICER
SERP TG, HYDERABAD

To
All the District Collectors in the State.
The Commissioner, GHMC / MMC / CMC.
The Commissioners of other Municipal Corporations in the State.
All the District Rural Development Officers, DRDA in the State with a direction to circulate these instructions to all the concerned stakeholders.
All the District Medical & Health Officers in the State.
All the Commissioners of Municipalities in the State.
All the Mandal Parishad Development Officers in the State.

Copy submitted to the Spl. Chief Secretary to Government, PR & RD Department, Govt. of Telangana, Secretariat, Hyderabad.
Copy submitted to the Spl. Chief Secretary to Government, Urban Development Department, Govt. of Telangana, Secretariat, Hyderabad.

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** చేయూత సామాజిక భద్రతా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే గడువును మరో 15 రోజులు పొడిగించింది. ఆగస్టు 31తో ముగియాల్సిన దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

## అర్హులకు మరో అవకాశం

చేయూత పింఛన్లకు అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయిన వారికి ఈ నిర్ణయం ప్రయోజనం కలిగించనుంది. ప్రభుత్వం ఇచ్చిన అదనపు గడువును అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

## గడువు మిస్ కావొద్దు

కొత్తగా పింఛన్ పొందేందుకు అర్హత ఉన్నవారు సెప్టెంబర్ 15లోగా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు కోరారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# విద్యార్థులలో పునాది అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం పెంపొందించాలి

- అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్



**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం జనకాపూర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ సందర్శించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాల అమలును పరిశీలించడంలో భాగంగా పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యసన స్థాయిలు, బోధనా–అభ్యసన ప్రక్రియలు, చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, సంఖ్యా పరిజ్ఞానం వంటి అంశాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్. లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వినూత్న బోధనా పద్ధతులు అవలంబించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రీడింగ్ కార్నర్, లైబ్రరీ వినియోగం ద్వారా విద్యార్థుల్లో పఠన అలవాట్లను పెంపొందించాలని, ప్రతి విద్యార్థి తన తరగతి స్థాయికి అనుగుణంగా చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యసన స్థాయిలను గుర్తించి, అవసరమైన వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో–ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఉమ బాల, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బుదేరా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

- కళాశాల నిర్వహణలో లోపాలు, విద్యార్థినుల పట్ల నిర్లక్ష్య వైఖరిపై చర్యలు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** బుదేరా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. శైలజను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మునిపల్లి మండలం బుదేరా లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల నిర్వహణలో లోపాలు, పరిపాలనా వ్యవహారాల్లో నిర్లక్ష్యం, నిర్వహణ సక్రమంగా లేకపోవడం, అలాగే విద్యార్థినుల పట్ల ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్న తీరుపై పలు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రత్యేక అధికారి జగదీష్, మండల ప్రత్యేక అధికారి రామాచారి, జిల్లా కోఆర్డినేటర్ కల్పన బుదేరా కళాశాలను సందర్శించి కళాశాల నిర్వహణ, పరిపాలనా అంశాలు, విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు.సమర్పించిన నివేదికలో పేర్కొన్న అంశాలను పరిశీలించిన అనంతరం, ప్రిన్సిపాల్ పి. శైలజ నిర్లక్ష్య ధోరణి, కళాశాల నిర్వహణలో లోపాలు, విద్యార్థినుల పట్ల తగిన విధంగా వ్యవహరించకపోవడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్యలు చేపట్టి, ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు రెసిడెన్షియల్ కళాశాలల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



# గాంధీ భవన్‌లో మక్కాన్ సింగ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

- మాజీ ఎమ్మెల్యే కోరికంటి చందర్ ఖండన

**ప్రజా వాయిస్ గోదావరిఖని** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే కోరికంటి చందర్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని దారి మళ్లించేందుకే గాంధీ భవన్ వేదికగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆధారరహితమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.అప్పులపై కాంగ్రెస్ ది అబద్ధాల ప్రచారం గాంధీ భవన్‌లో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసిందని చేసిన వ్యాఖ్యలను చందర్ తప్పుపట్టారు. కాంగ్రెస్ నాయకులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే నిత్యం అప్పుల జపం చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం చేసిన ఖర్చును అప్పులుగా చూపిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేయడం సరికాదని హితవు పలికారు.కేసీఆర్‌పై విమర్శలు సరికావుకేసీఆర్ గారు ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని గాంధీ భవన్‌లో ఎమ్మెల్యే విమర్శించడాన్ని చందర్ ఎద్దేవా చేశారు. 1000 రోజుల పాలన అని డబ్బాలు కొట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, నియోజకవర్గాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ముంపు సమస్యలు, రైతాంగ ఇబ్బందులను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుల ఉనికి లేకుండా చేస్తామంటూ గాంధీ భవన్‌లో హెచ్చరించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.ప్రజలే తగిన గుణపాఠం చెబుతారుకాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా, ప్రజల తరపున పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి, హైదరాబాద్‌లో కూర్చొని ప్రెస్ మీట్లు పెట్టడం కాదని, ధైర్యముంటే రామగుండం ప్రజల ముందుకు వచ్చి తమ పాలనపై సమాధానం చెప్పాలని కోరికంటి చందర్ డిమాండ్ చేశారు.



# రిమార్కు లేకుండా 38 ఏళ్ల సేవా ప్రస్థానమ్

- దోమకొండ విండో సెక్రటరీ బాల్ రెడ్డి అరుదైన రికార్డు
- ఉద్యోగ భర్తీ రిటైర్మెంట్ ఒకే చోట

**ప్రజా వాయిస్ దోమకొండ**, ఆగస్టు 31 దోమకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సెక్రటరీగా పన్యాల బాల్‌రెడ్డి అందించిన 38 ఏళ్ల సుదీర్ఘ సేవలకు సోమవారం ముగింపు పలికారు. 1988లో క్లర్క్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన ఆయన, అనంతరం సెక్రటరీగా బాధ్యతలు చేపట్టి దోమకొండ విండోలో ఉద్యోగ భర్తీ విరమణ ఒకే చోట పదవీ విరమణ పొందారు. అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు.దాదాపు నాలుగు దశాబ్దాల పాటు రైతులు, దోమకొండ రైతు సంఘ సభ్యులకు సేవలందిస్తూ పీఏసీఎస్ కార్యకలాపాల్లో కీలకపాత్ర పోషించారు. విధి నిర్వహణలో నిజాయితీ, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి సహచరులు, రైతులు, గ్రామస్తుల మన్ననలు పొందారు. పీఏసీఎస్ అభివృద్ధికి, రైతులకు సేవలందించడంలో బాల్‌రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని పలువురు కొనియాడారు.పదవీ విరమణ సందర్భంగా పీఏసీఎస్ కార్యాలయంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో బాల్‌రెడ్డిని శాలువాతో పదుల సంఖ్యలో నేతలు రైతులు ఘనంగా సన్మానించారు. ఒకే ప్రాంతంలో 38 ఏళ్ల పాటు సేవలందించి పదవీ విరమణ పొందడం అరుదైన విషయమని, ఆయన అనుభవం, సేవా స్ఫూర్తి నేటి ఉద్యోగులకు ఆదర్శమని పలువురు పేర్కొన్నారు.కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, జిల్లా క్లస్టర్ ఆఫీసర్ నగేష్, మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమలగౌడ్, యూనియన్ లీడర్ సాలెమ్ , సొసైటీ డైరెక్టర్లు బుర్రి లింగం, కదిరే దుర్గారెడ్డి, నాగరపు రాములు, షేక్ మహమ్మద్, రామ్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, నీరజ్‌రెడ్డి, అశోక్, ప్రభాకర్‌రెడ్డి, రమణి, నర్సింలు, వివిధ సీఈవోలు, డైరెక్టర్లు, రైతులు,కుటుంబ సభ్యులు, నవీన్, ప్రమోద్‌రెడ్డి, మహాలింగం, గులాం, అంకత్ సంకీర్త్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాలు నివారించేందుకు రక్షణ చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ కె.హరిత

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి జిల్లా కలెక్టర్ కె.హరిత రహదారి భద్రతపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సిర్పూర్‌టి మండలం వెంకట్రావుపేట వద్ద గల అంతర్రాష్ట్ర వంతెనపై భారీ వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రహదారి భవనాల శాఖల ఆధీనంలోని రహదారుల మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. జాతీయ రహదారులపై సీసీ కెమెరాలు, వేగనియంత్రిక బోర్డులు ఏర్పాటు చేసి అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు.ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించాలని, రహదారులపై పశువులు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా తనిఖీలు నిర్వహించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.





## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కె.హరిత



**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.హరిత అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్‌నగర్‌కు చెందిన సూర పరమేశ్వర్ రావు తన పట్టా భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని, కౌటాల మండలం మొగడ్ దగడ్‌కు చెందిన షాలు తామి పాటేదార్ దివ్యాంగత్వ పింఛన్ మంజూరు చేయాలని, లింగాపూర్ మండలం పిట్ట తాండాకు చెందిన బోడ బాపూరావు డీఎంఎఫ్‌టీ నిధుల బిల్లులు మంజూరు చేయాలని దరఖాస్తులు సమర్పించారు. కౌటాల మండలం తలోడికి చెందిన టేకం శ్రీశైలం మీ-సేవ కేంద్రం మంజూరుకు, దహేగాం మండలం చంద్రపెల్లికి చెందిన బద్ది శంకర్ సదరం ధృవపత్రం, పింఛన్ కోసం, కెరమెరి మండలం పరందోలికి చెందిన రాథోడ్ పుష్పలత ఘాట్ సెక్షన్ గ్రావెల్ పని బిల్లుల కోసం, బెజ్జూర్ మండలం పోతేపల్లికి చెందిన నాయిని సుశీల దివ్యాంగ పింఛన్ కోసం దరఖాస్తులు అందజేశారు.

తెలంగాణ వీరభద్రీయ కుల సంఘం ప్రతినిధులు సంచార జాతుల వారికి సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.



## విముక్త జాతుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కె.హరిత

ప్రజా వాయిస్ ఆసిఫాబాద్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విముక్త జాతుల దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె.హరిత హాజరయ్యారు. అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు ఆమెతో కలిసి పాల్గొన్నారు.జిల్లాలో విముక్త జాతుల సంక్షేమం, విద్య, వైద్యం, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. వారికి గూడు కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేయడంతో పాటు పిల్లల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్రిటిష్ కాలంలో క్రిమినల్ ట్రైబ్స్ చట్టం ద్వారా నిర్బంధానికి గురైన ఈ జాతులను స్వాతంత్ర్యానంతరం డి-నోటిఫైడ్ ట్రైబ్స్ చట్టం ద్వారా విముక్త జాతులుగా గుర్తించినట్లు వివరించారు.విముక్త జాతుల సాంప్రదాయ వృత్తులు, కళలు, జానపద ప్రదర్శనలు తెలంగాణ సంస్కృతికి విలువైన సంపదగా పేర్కొన్న కలెక్టర్, ప్రతి విద్యార్థికి విద్య, యువకులకు నైపుణ్యం, ఉపాధి, ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారి సాంప్రదాయ కళలు, సంస్కృతిని కాపాడుతూ, హక్కులను పరిరక్షించాలని కోరారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నామిండ్ల నరేష్
## ఎం ఎస్ పి అధ్యక్షుడిగా మంద అనిల్ కుమార్




**ప్రజా వాయిస్ ఎల్కతుర్తి**
ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన నామిండ్ల నరేష్ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎంఎస్పి గ్రామ శాఖ అధ్యక్షుడిగా మంద అనిల్ కుమార్ ను ఎన్నుకున్నట్లు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అడ్డూరి అనిల్ మాదిగ మండల అధికార ప్రతినిధి జూపాక మధుకర్ ఎం ఎస్ పి అధ్యక్షుడు కొయ్యడ రాజేందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నామిండ్ల నరేష్ మంద అనిల్ కుమార్ మాదిగ మాట్లాడుతూ, మాదిగల హక్కుల సాధనకై ముందుకు నడుస్తూ మాదిగల హక్కుల ఐక్యతను చాటుతూ నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా మండల నాయకుల ఆధ్వర్యంలో నడుచుకుంటానని ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా వై. రాజేష్, ప్రధాన కార్యదర్శిగా ఎల్తూరి అజయ్, సభ్యులుగా జూపాక సుమన్, నామిండ్ల శివ కృష్ణ, కొయ్యడ ప్రవీణ్ కుమార్, జూపాక రాహుల్, మారేపల్లి దిలీప్, పవన్, చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చర్యలు తీసుకుంటారా..?
# లేదంటే...చేతులు దులుపుకుంటారా..?

- మొయినాబాద్ మున్సిపాలిటీల్లో అంతస్తుల మీద అంతస్తులు
- అయినా అధికారుల నిండు నిర్లక్ష్యం
- జేబీఐటీ ఎదురుగా 111జీవోకు తూట్లు
- అజీజ్ నగర్ పద్మావతి వెంచర్ లో మున్సిపల్ రూల్స్ కు పాతర
- అధికారుల కండ్ల ముందే ఏకంగా ఏడంస్తులు.. ఎనిమిదంతస్తులు
- సొంతింటి కోసం కాదు అద్దె హాస్టల్ల కోసం భారీ భవనాలు
- రేపు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత..? అంటూ మండిపడుతున్న స్థానికులు


జేబీఐఈటీ కళాశాల ఎదురుగా.. ఏఎస్ రెడ్డి సూపర్ డీలక్స్ బాయ్స్ హాస్టల్ అక్రమ నిర్మాణం


మున్సిపల్ కార్యాలయానికి కూత వేటు దూరంలో భారీ అక్రమ నిర్మాణం

**మొయినాబాద్ (ప్రజావాయిస్ ):** ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా అధికారుల కండ్ల ముందే ఏడంతస్తులు.. ఎనిమిదంతస్తుల భారీ భవనాలు అటు జేబిఐఈటి కళాశాల ఎదురుగా.. ఇటు అజీజ్ నగర్ లోని పద్మావతి వెంచర్ లో లేస్తున్నాయి. పునాదులు తవ్వడం నుంచి పిల్లర్లు, స్లాబ్‌లు, అంతస్తులు వేయడం వరకు అన్నీ బహిరంగంగానే సాగుతున్నాయి. అయినా నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు మొయినాబాద్ పరిధిలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.ఓ వైపు జంట జలాశయాల పరిరక్షణకు సంబంధించిన 111 జీవో నిబంధనలు, మరోవైపు మున్సిపల్ భవన నిర్మాణ నిబంధనలు.. ఇన్ని నిబంధనలు ఉన్నా వాటికి విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. రూల్స్ పుస్తకాల్లోనేనా? క్షేత్రస్థాయిలో వాటి అమలు ఎక్కడ? అని స్థానికులు నిలదీస్తున్నారు.

### అధికారుల కండ్ల ముందే ఏడంతస్తులు.. ఎనిమిదంతస్తులు..

అధికారుల కండ్ల ముందే బహుళ అంతస్తుల భవనాలు ఏడు, ఎనిమిది అంతస్తుల వరకు నిర్మిస్తున్నారు.అవి సొంతింటి కోసం కాదు.. అద్దెలు, హాస్టల్ల పర్పస్ కోసం నిర్మిస్తున్నారు. భారీగా గదులు నిర్మించి అద్దెకు ఇవ్వడం ద్వారా ధనార్జనకు ప్రాధాన్యం ఇస్తున్నారనిరేపు ఒకవేళ ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### ఇకనైనా కొరడా ఝుళిపిస్తారా..?

అటు జేబీఐఈటి ఎదురుగా , ఇటు అజీజ్ నగర్లోని పద్మావతి వెంచర్లోని భారీ నిర్మాణాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి,నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్న భారీ భవనాలపై చర్యలు తీసుకుంటారా..?లేదంటే కాసులకు కక్కుర్తి పడి చేతులు దులుపుకుంటారా..?చూడాలి.

## పాలనా అనుభవం లేని అరాచక శక్తుల చేతిలో తెలంగాణ

- కెసిఆర్ హయంలో అభివృద్ధి..
- నేడు అభివృద్ధిలో వెనుకడుగు
- ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక రోడ్లపై తిరుగుతున్న లక్షలాది మంది యువత
- నేటి నుంచి టిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వైఫల్యాలపై నిరసన
- మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** పరిపాలన అనుభవం లేని అరాచక శక్తుల చేతిలో తెలంగాణ ఉండడంతో గత మూడేళ్లుగా అభివృద్ధికి నోచుకోవడం లేదని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆరోపించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా..అందోల్ మండలం డాకూర్ గ్రామంలో బిఆర్ఎస్ నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పాలనా అనుభవం లేని అరాచక వ్యక్తుల చేతుల్లో రాష్ట్రం బందీ అయిందనీ అందుకే తెలంగాణ అభివృద్ధి చెందడం లేదన్నారు.కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి చెందిన తెలంగాణ.. కాంగ్రెస్ పాలనలో వెనకడుగు వేసిందనీ విమర్శించారు.ఉపాధి లేక, ఉద్యోగాలు రాక లక్షలాది మంది ప్రజలు వలసలు పోతున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.ఎన్నికల సమయంలో గొప్ప హామీలిచ్చి అధికారంలోకి వచ్చినతర్వాత కాంగ్రెస్ ప్రజలను మోసగించిందనీ,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి రేపటి నుంచి వారం రోజుల పాటు మండల కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాం క్రాంతి కిరణ్ స్పష్టం చేశారు.

## భద్రాద్రి జిల్లాలోని వర్ఫ్ బోర్డు భూములను రక్షించాలి


- భూ కబ్జాదారుల చేతుల్లో వక్ఫ్ భూములు లోకాయుక్త ఆదేశాలు పట్టించుకోని అధికారులు
- తక్షణమే వక్ఫ్ బోర్డ్ భూములను రక్షించాలంటూ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లకు వినతి



**ప్రజా వాయిస్ భద్రాద్రి కొత్తగూడెం** జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూములను రక్షించాలంటూ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లకు సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజర్ మొహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ బోర్డు కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్ ఆస్తులను రక్షించడంలో సంబంధిత శాఖ అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని రియాజ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా లోకాయుక్త మరియు సీఈఓ ఇచ్చిన ఉత్తర్వులను కూడా తుంగలో తొక్కుతున్నారంటూ రియాజ్ తెలియజేశారు. గౌరవ లోకాయుక్త జారీ చేసిన ఆదేశాల ప్రకారం ప్రెసిడెంట్ నెంబర్.1273/2021/ బి1/ఎల్ ఓ కే/2608/2024, తేది: 26-02-2024, నాడు వక్ఫ్ బోర్డు సీఈఓ ఉత్తర్వుల ప్రకారం, అక్రమాలకు గురైన వక్ఫ్ భూములను తక్షణమే సర్వే చేసి ఆక్రమణకు గురైన భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని తెలియజేసింది. కానీ లోకాయుక్త ఆదేశాలు ఇచ్చి నెలలు గడుస్తున్న స్థానిక అధికారులు మాత్రం లోకయుక్త ఆదేశాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ అక్రమంగా మున్సిపల్ శాఖ అధికారులు కబ్జాదారులకు ఇంటి నెంబర్లు కూడా ఇస్తున్నారంటూ రియాజ్ తెలియజేశారు. కావున ఇకనైనా భద్రాద్రి జిల్లా కలెక్టర్ తక్షణ వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా వక్ఫ్ భూముల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించి ఆక్రమణకు గురైన భూములను గుర్తించి తక్షణమే కబ్జాదారుల నుండి వక్ఫ్ భూములను రక్షించ వలసిందిగా కోరుతున్నామంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజర్ మొహమ్మద్ రియాజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సభ్యులు,లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు ఎస్.కె పాషా, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో శ్రావణ శోభ

- మూడో శ్రావణ సోమవారం భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- వేకువజామునే ప్రత్యేక అభిషేకాలు
- పూజలతో మార్మోగిన శివనామస్మరణ
- భక్తులకు అన్నప్రసాద వితరణ



**ప్రజా వాయిస్, పెద్ద శంకరంపేట:** మూడో శ్రావణ సోమవారం సందర్భంగా పెద్ద శంకరంపేట మండలంలోని ప్రముఖ శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు వేకువజామునే ఆలయాలకు చేరుకోవడంతో ఆయా దేవాలయాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.మండలంలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయం, గొట్టిముక్కల రాజులగుట్టపై వెలసిన శ్రీ ఆత్మలింగేశ్వర ఆలయం, గురుపాద గుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం భక్తులతో సందడిగా మారాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని పాలు, నీరు తదితరాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.శ్రావణ సోమవారం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో ఆయా ప్రాంతాలు శివనామస్మరణతో మార్మోగాయి. కుటుంబ సమేతంగా ఆలయాలకు చేరుకున్న భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా పలు ఆలయాల వద్ద భక్తుల కోసం అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు.కొప్పోల్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శ్రావణ సోమవారం సందర్భంగా శివాలయాల్లో నెలకొన్న భక్తి వాతావరణం, ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పెద్ద శంకరంపేట మండలం శివమయంగా మారింది.



## ఉద్యోగుల సేవలే.. అసలైన గుర్తింపు

- పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు రామకృష్ణాగౌడ్ కు ఘన సన్మానం
- విద్యార్థుల భవిష్యత్తుకు చేసిన సేవలు చిరస్మరణీయం
- నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్

**ప్రజా వాయిస్, పెద్ద శంకరంపేట:** విధి నిర్వహణలో ఉద్యోగులు అందించిన సేవలే వారికి శాశ్వత గుర్తింపును తీసుకొస్తాయని నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్ అన్నారు. పెద్ద శంకరంపేటలోని బాలికల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రామకృష్ణాగౌడ్ పదవీ విరమణ సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యా బోధన వృత్తిని బాధ్యతగా భావించి విద్యార్థుల భవిష్యత్తుకు రామకృష్ణాగౌడ్ అందించిన సేవలు అభినందనీయమని అన్నారు. ఉపాధ్యాయుడిగా తన విధులను అంకితభావంతో నిర్వర్తించి విద్యార్థుల మన్ననలు పొందారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనేది కేవలం విధుల నుంచి విరమణ మాత్రమేనని, సమాజానికి అందించిన సేవలకు అది ముగింపు కాదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రామకృష్ణాగౌడ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు మధు, జహంగీర్, భానుగౌడ్, సత్యం, గంగారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఎంఈఓ శేఖర్, మాజీ ఎంఈఓ వెంకటేశం, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి , శిరీష, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# నాలుగు దశాబ్దాల సేవలకు ఘన వీడ్కోలు

## విద్యారంగానికి కొల్లు ప్రమీల వెంకట్రావు సేవలు ప్రశంసనీయం..ఎంఈఓ వనం సత్యనారాయణ

**ప్రజా వాయిస్, కోదాడ:**
విద్యారంగానికి ఉపాధ్యాయురాలు కొల్లు ప్రమీల వెంకట్రావు అందించిన సేవలు ప్రశంసనీయమని నడిగూడెం ఎంఈఓ వనం సత్యనారాయణ అన్నారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన ప్రమీల వెంకట్రావుకు సోమవారం నడిగూడెం మండలం రత్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.శారద అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంఈఓ వనం సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యాబోధనతో పాటు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, పేద విద్యార్థులకు తన వంతు సహాయాన్ని అందించిన ప్రమీల సేవలను ఆయన కొనియాడారు. విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన కృషి ప్రత్యేకంగా నిలిచిందన్నారు. ఉపాధ్యాయ



వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవా భావంతో నిర్వహించిన ఆమె సేవలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు.

**స్ఫూర్తిదాయకమైన సేవలు**

ప్రధానోపాధ్యాయురాలు జి.శారద మాట్లాడుతూ.. ప్రమీల వెంకట్రావుతో కలిసి పనిచేసిన అనుభవం ఎంతో విలువైనదన్నారు. ఆమె క్రమశిక్షణ, సేవా దృక్పథం, విద్యార్థుల పట్ల చూపిన ఆప్యాయత ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కోదాడ మండలంలోని వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేస్తూ వందలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆమె ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాట్ల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ ఈదమ్మ, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ జి.పద్మావతి, సీఆర్‌పీ రామారావు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటాచారి, మాజీ సర్పంచ్ పసుపులేటి బాబు, మండల వార్డు సభ్యుల అధ్యక్షుడు మిరియాల శ్రీను, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమీల వెంకట్రావును శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

# ముఖ్యమంత్రి సాబ్ జర స్పందించండి..!!?

**పినపాక గడ్డ. రౌడీ రాజకీయాలకు అడ్డా**

**రాజకీయ పార్టీల కనుసైగల్లోనే ఏర్పడిన మణుగూరు ఖాన్ దాన్**

**మహిళపై వేధింపులు ఖండించినందుకే అతి దారుణ హత్య..**

**శివ మరణంతో ఉలిక్కిపడ్డ మణుగూరు మండల ప్రజలు...**

**మరణం పట్ల స్పందించలేని స్థానిక ఎమ్మెల్యే..**

**అందుబాటులో లేని మాజీ ఎమ్మెల్యే...**

**నిద్రమత్తు వీడని బిజెపి నేతలు కంటికి కనిపించని కమ్యూనిస్టులు**

**అధికార పార్టీ పిఏ ఎవరు!? ప్రధాన నిందితుడికి పీ,ఏ కు సంబంధం ఏమిటి!?**

**ప్రజా పాలన అంటే ఇదేనా అంటున్న రాజకీయ విశ్లేషకులు..**





ప్రజా వాయిస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ రాజకీయం అంటేనే నేడు రౌడీ రాజకీయాలకు అడ్డాగా మారింది.. ఆగస్టు. 27 తేదీ పట్ట పగలే జరిగిన సింహాద్రి శివకుమార్ దారుణ హత్య రౌడీ రాజకీయాలకు ప్రధాన కారణంగా కనిపిస్తుంది. పినపాక ఏజెన్సీ రాజకీయ నేతల పిల్లలే మణుగూరు పట్టణ పరిధిలో ఖాన్ దాన్ (ఎని) అనే గ్రూప్ ఏర్పాటు చేసి. అర్ధరాత్రి వేళల్లో గంజాయి సేవించడం, మత్తులో అల్లర్లు సృష్టించడం, మట్టి ఇసుక కాంట్రాక్టర్ల వద్ద బెదిరింపులకు దిగుతూ పైసా వసూల్ చేయడం. ఆడపిల్లలను లైంగికంగా వేధించడం, వారి యొక్క వృత్తిగా మారిన అది గుర్తించి తప్పు అంటూ ఎవరైనా వారిని హెచ్చరిస్తే వారిపై అతి కిరాతకంగా దాడి చేయడం, చంపేస్తాము అంటూ బెదిరింపులకు దిగడం జరిగినట్లు తెలుస్తుంది. బాధతో ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు ఎఫ్ఐఆర్ కాకుండా రాజకీయ పలుకుబడులు ఉపయోగించడం, వారి వృత్తిగా మారినట్లు విమర్శలు వెల్లి వెతుతున్నాయి. వేసనాలకు అలవాటు పడిన నేటితరం యువత గ్రూప్ సంఖ్య 86 మంది ఉన్నట్లు సమాచారం. సింగరేణి కాలనీలో ఉద్యోగుల ఆడపిల్లలను వేధించవద్దు అంటూ సింహాద్రి శివకుమార్ అనే వ్యక్తి హెచ్చరించినందుకే. మణుగూరు గ్రౌండ్ సమీపంలో సింహాద్రి శివకుమార్ పై దాదాపు 30 మంది యువకులు గంజాయి మత్తులో ముక్కుమూడిగా కొట్టడం దారుణంగా హత్య చేయడం జరిగింది అంటూ మణుగూరు మండలం ప్రజలు భయభ్రాంతులకు గురికావడం. గమనార్హం బహిరంగ ప్రదేశాల్లోనే హత్యకు కారణమైన నిందితులను, అరెస్టు చేయడానికి దాదాపు 48 నుండి 72 గంటల సమయం పట్టడం ఏమిటి అంటూ మేధావి వర్గం సూటిగా ప్రశ్నిస్తుంది. దారుణ హత్యకు కారణమైన నిందితులకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని ఆరోపణలు రావడం. దారుణ ఘటనపై స్పందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలైన బిజెపి ,కాంగ్రెస్ వెనకడుగు వేయడం, తెలంగాణ ప్రతిపక్ష పాత్ర పోషించే బిఆర్ఎస్ పార్టీ నేతలు మౌనం పాటించడం మాజీ ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడం. కమ్యూనిస్టు పార్టీల నేతలు తమకేమీ సంబంధం లేనట్లు కంటికి కనిపించకపోవడం వెనక కారణం ఏమిటి అనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి. ఈ గంజాయి కి అలవాటు పడిన వ్యక్తులను కాపాడేది ఎవరు? అంటూ ప్రజలు అయోమయంలో పడ్డట్టు తెలుస్తుంది. దాంతో సింహాద్రి శివకుమార్ దారుణ హత్య సోషల్ మీడియాలో వైరల్ గా మారడం. పోలీసులు 72 గంటల తర్వాతనే నిందితులను అదుపులోకి తీసుకోవడం వెనుక రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ దారుణ ఘటన ఖండించే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు స్పందించి. ఈ మత్తుకు అలవాటు పడిన మృగాల వయసొచ్చిన ఆడపిల్లల ,(మాన) ప్రాణాలకు కాపాడే విధంగా ఖాన్ దాన్ గ్రూప్ సభ్యుల మొబైల్ ఫోన్ డేటా పరిశీలన చేసే విధంగా ఆదేశాలు జారీ చెయ్యాలి అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మణుగూరు మండల ప్రజలు వేడుకుంటున్నారు..

**లైంగిక కేసులపై స్పందించే ఎమ్మెల్యే దారుణ హత్య పట్ల మౌనం ఎందుకు..!?**

హైదరాబాద్ నగరంలో పంజాగుట్ట పరిధిలో గల పోలీస్ స్టేషన్ నందు ఒక మహిళ పెట్టిన పెట్టిన లైంగిక కేసు పై క్షణకాలంలోనే స్పందించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వ్యక్తిగత జీవితం రాజకీయం చెయ్యడం, కామ కాంతారావు కబ్జాల కాంతారావు అంటూ పేరు పెట్టడం, నియోజకవర్గ వ్యాప్తంగా మీడియా ముఖంగా ప్రశ్నించడం, మహిళకు న్యాయం జరగాలి అంటూ పత్రిక ముఖంగా డిమాండ్ చేయడం జిల్లా వ్యాప్తంగా వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, అనే తేడా లేకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం బాధిత మహిళకు న్యాయం చేయాలి అంటూ న్యాయపోరాటం చేసిన కాంగ్రెస్ నేతలు. స్థానిక మణుగూరు పట్టణంలో దారుణ ఘటన జరిగిన ఒక వ్యక్తి ప్రాణాలు తీసిన తమకేమీ తెలియనట్లు మౌనం పాటించడం. రక్షాబంధన్ వేల ఆడపిల్లల కంటతడి సంబంధం లేనట్లే భావించడం. స్థానిక నోరు విప్పకపోవడం. తీవ్ర అనుమానాలకు దారితీస్తుంది అంటూ స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

**(వీని) గ్రూప్ ఏర్పాటు చేసింది ఎవరు!? ఆ ప్రతినిధి పర్సనల్ పి,ఎ సంబంధం ఏమిటి...!?**

మణుగూరు పట్టణంలో మాదకద్రవ్యాలకు అలవాటు పడిన మణుగూరు ఖాన్ దాన్ గ్రూప్ సభ్యులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అండదండలు ఉన్నట్లు ప్రజలు చర్చించుకోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. అధికార పార్టీల నేతలే అంతర్గతంగా గ్రూప్ సభ్యులకు మాదక ద్రవ్యాలకు కావలసిన ఆర్థిక ఏర్పాట్లు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దినేష్ అనే వ్యక్తి ఖాన్ దాన్ గ్రూప్ సభ్యుడు కావడం ఆ వ్యక్తి ప్రతినిధి పర్సనల్ పీ,ఏ తో, స్నేహపూర్వకంగా ఉండడం ఈ అనర్థాలకు కారణం అంటూ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గత సంవత్సర కాలంగా అనేక అనర్థాలకు కారణమైన ఆ గ్రూపు సభ్యుల పై ఒక కేసు ఎఫ్ ఐ ఆర్ కాకపోవడం, నేడు ఆడపిల్లను వేధించొద్దు అంటూ హెచ్చరించిన సింహాద్రి శివకుమార్ అనే వ్యక్తిని దారుణంగా హత్య చేయడం జరిగిన నిందితులను అరెస్టు చేయడానికి పోలీసులకు 72 గంటలు పట్టిందని ప్రజలు మండిపడుతున్నారు. రాజకీయ నేతలు ఎవరు కూడా ఈ దారుణ ఘటనపై స్పందించకపోవడం ఏమిటి అంటూ మండిపడుతున్నారు. ఈ గ్రూపు వెనుక రాజకీయ పెద్దలు ఉన్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరి ఇప్పటికైనా తెలంగాణ డిజిపి స్థాయి పోలీస్ అధికారులు స్పందించి. మణుగూరు పట్టణంలో మరోసారి ఇలాంటి దారుణ ఘటన జరగకుండా. తగు జాగ్రత్తలు పాటిస్తే మంచిదని. ఈ మానవ మృగాలుగా మారిన ఖాన్ దాన్ గ్రూప్ సభ్యులకు. అంతర్గతంగా సహకరించే రాజకీయ నేతలను గుర్తించి చట్టబద్ధంగా శిక్షించాలని మణుగూరు మండల ప్రజలు వేడుకుంటున్నారు...



# రోడ్లపైకి డ్రైనేజీ నీరు.. రోగాల బారిన జనం!

**- గోదావరిఖని లక్ష్మీనగర్ ప్రాంతంలో తీవ్ర దుర్గంధం**

**- డ్రైనేజీ పైప్‌లైన్ పగిలినా పట్టించుకోని అధికారులు**

**- రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు, వ్యాపారులు, వాహనదారుల అవస్థలు**

**ప్రజా వాయిస్ గోదావరిఖని**
రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని లక్ష్మీనగర్, మేదరి బస్తీకి వెళ్లే ప్రధాన రహదారిపై గత కొన్ని రోజులుగా డ్రైనేజీ మురుగు నీరు పొంగిపొర్లుతోంది. భారత్ మెస్ సమీపంలోని డ్రైనేజీ లైన్ పగిలిపోవడంతో మురుగు నీరు రోడ్డుపైకి చేరి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. స్థానిక నివాసితులు, వ్యాపారులు తెలిపిన వివరాల ప్రకారం.. వారం రోజులుగా మురుగు



నీరు రోడ్డు పైనే నిలిచిపోవడం వల్ల దుర్గంధంతో పాటు దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీంతో మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుర్గంధం తాళలేక వ్యాపారులు ముక్కుకు మాస్కులు ధరించి వ్యాపారాలు చేసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. రహదారిపై మురుగు నీరు పారుతుండడంతో వాహనదారులు, కాలినడకన వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి పగిలిన డ్రైనేజీ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానిక ప్రజలు, వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు.



# రోడ్డా? రణరంగమా?.. గోతుల మయమైన దారి

**- ప్రాణాలమీదకు తెస్తున్న ప్రయాణం!**

**- ఇసుక లారీల ధాటికి దెబ్బతిన్న మంథని - చిన్న ఓదాల రహదారి,**

**- నిత్యం భయంతో వణుకుతున్న విద్యార్థులు, ప్రయాణికులు**

**ప్రజా వాయిస్ మంథని**
మండల కేంద్రానికి కేవలం పది కిలోమీటర్ల పరిధిలోనే ఉన్న పలు గ్రామాలు నేటికీ కనీస రవాణా సౌకర్యాలకు దూరంగా అల్లాడుతున్నాయి. మండల పరిధిలోని గోపాల్ పూర్, చిన్న ఓదాల, జిల్లాలపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయంగా మారి ప్రయాణికులకు తీవ్ర కష్టాలను తెచ్చిపెడుతోంది. ?ప్రతిరోజూ ఈ దారి గుండా బడులకు వెళ్లే విద్యార్థులు, పొలాలకు వెళ్లే రైతులు, వైద్యం కోసం అత్యవసరంగా పట్టణానికి వెళ్లే రోగులు అడుగు ముందుకు వేయాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. చిన్నపాటి వర్షం పడినా చాలు మోకాలి లోతు గుంతల్లో నీరు చేరి ఈ రహదారి కాస్తా చెరువును తలపిస్తోంది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు అదుపు తప్పి పడిపోతుండటంతో నిత్యం ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ?గోపాల్ పూర్ శివారులోని మానేరు వాగు నుంచి నిత్యం వందలాది భారీ ఇసుక లారీలు ఈ రోడ్డు పై నుంచే వెళ్లడం వల్ల రహదారి పూర్తిగా ధ్వంసమైందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక రవాణా ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల రాబడి వస్తున్నప్పటికీ, ఈ రోడ్డు మరమ్మత్తుల కోసం కనీస నిధులు కేటాయించకపోవడంపై మండిపడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఈ రోడ్డుకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని లేదా నూతన రహదారిని నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇప్పటికైనా నిద్రమత్తు వీడి చర్యలు తీసుకోకపోతే రోడ్డుపైనే బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.



# రాష్ట్రపతి అవార్డు గ్రహీత రామయ్యకు ఘన సన్మానం

**ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :**
రాష్ట్రపతి అవార్డు గ్రహీత, గర్రెపల్లి ముద్దుబిడ్డ దుర్గిశెట్టి రామయ్యకు పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కన్న రమేష్, కస్తూరి లక్ష్మారెడ్డి నేతృత్వంలో గర్రెపల్లిలోని శివుడి విగ్రహం వద్ద ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామయ్య రాష్ట్రపతి అవార్డు అందుకోవడం గర్రెపల్లి గ్రామానికి గర్వకారణమని పలువురు కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసంపల్లి శ్రీనివాస్, అల్లం తిరుపతి, పసిడ్ల రమేష్, ఆసరి రాజయ్య, పెగడపల్లి బాబా, సినీ దర్శకుడు వెంకటరెడ్డి, ఈశ్వర్ రోజ్ వెంకటేష్, పయ్యావుల మహేష్, గోవర్ధన్, డాక్టర్ అంజయ్య, మాజీ ఎంపీపీ లక్ష్మిన్, ఆది కోటేశ్వరరావు, రాధాకృష్ణ, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల పక్షపాతి కామ్రేడ్ మల్లయ్య

## ఘనంగా గాదెగాని మల్లయ్య 21వ వర్ధంతి

**మోటకొండూరు, ఆగష్టు 31(ప్రజా వాయిస్):-**
బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదల కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు కామ్రేడ్ గాదెగాని మల్లయ్య అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నల్ల ప్రదీప్ రెడ్డి అధ్యక్షతన మల్లయ్య 21వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం తదితరులు మల్లయ్య స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. ఉమ్మడి మోటకొండూరు గ్రామపంచాయతీలో రెడ్డిగట్టి శేషయ్య నాయకత్వంలో మల్లయ్య, రేగు సిద్దయ్య, కొల్లూరు ఇస్తారితో కలిసి సర్వే నంబర్ 950లో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచారని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ.. మల్లయ్య ఉమ్మడి యాదగిరిగుట్ట మండల కౌన్సిలర్‌గా పనిచేస్తూ మోటకొండూరు గ్రామంలో నిరుపేదల పక్షాన నిలిచారని అన్నారు. భూమి లేని వారికి సాగుభూమి దక్కేలా భూపోరాటంలో ముందున్నారని తెలిపారు. ఆరెగూడెంలో పెత్తందారుల ఆక్రమణలో ఉన్న గుడి, బడి స్థలాలను కాపాడేందుకు ప్రజా పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు బోల శ్రీనివాసు, పశువుల నరసింహ, మారబోయిన నరేష్, గాదెగాని మల్లేష్, మారబోయిన హేమలేష్, జహంగీర్, రేగు యాదయ్య, కొండ భీమయ్య, బిస పాండు, పేరబోయిన రమేష్, జాంగిర్, గాదెగాని నరసింహులు, నల్ల యుద్ధవరెడ్డి, జివిలికపల్లి పాండు, గాదెగాని కరుణాకర్, బీరకాయల మధు, బీసా నరసయ్య, గాదెగాని కార్తీక్, రాజు, కొల్లూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.





## రైతులకు సమగ్ర వ్యవసాయ శిక్షణ

**- సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి వ్యవసాయ అధికారి సంపత్**

ప్రజా వాయిస్ పలిమెల
మండల కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో సోమవారం రైతులకు సమగ్ర వ్యవసాయ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ఎ. సంపత్ మాట్లాడుతూ, రైతులు నిరంతరం పంటలను పరిశీలిస్తూ ముందస్తుగా చీడపీడల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ?సాగులో ఉన్న పత్తిలో పచ్చదోమ, తెల్లదోమ ఉధృతి నివారణకు లీటరు నీటికి అసిటామిప్రిడ్ 0.2 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అలాగే వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరానికి 8 నుంచి 10 కిలోల 3జీ గుళికలను ఇసుకలో కలిపి పొలంలో చల్లాలని పేర్కొన్నారు. శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుందని, సందేహాలుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ఏఈఓ జి. శరత్, సర్పంచ్ జవ్వాజీ పుష్పలత తిరుపతి, దందేర రాజేందర్, రైతులు పడాల రమేష్, జాడి మధుసూదన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని అనుమతులు తీసుకున్నకే చేపల చెరువుల తవ్వకాలు

**- బస్వాపూర్ లో చేపల చెరువు పై యజమాని వివరణ**



ప్రజా వాయిస్,సంగారెడ్డి :
బస్వాపూర్ లో అక్రమంగా చేపల చెరువుల తవ్వకాలు అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై భూమి యజమాని ప్రసాదరావు వివరణ ఇచ్చారు. తాము మత్స్యశాఖ, ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ శాఖల నుంచి అనుమతులు తీసుకున్నాకే చేపల చెరువుల తవ్వకాలను ప్రారంభించడం జరిగిందన్నారు. పత్రికల్లో వచ్చినట్లుగా చికెన్, ఇతర వేసుకో వేస్టేజ్ మాంసాహారాన్ని చేపల చెరువులో వాడమున్నారు. ప్రత్యేకంగా చేపల పెంపకం కోసం వాటి అవసరమైన ఆహారాన్ని ప్రకృతికి ఎలాంటి నష్టం చేకూర్చని విధంగా దానను తీసుకురావడం జరుగుతుందన్నారు. మిగతా చేపల చెరువు లాగా కోళ్ల తలకాలను, ఇతర వేస్ట్ చేసింది తమ వాడవమని స్పష్టం చేశారు. ప్రస్తుతం మనం తింటున్న బియ్యం కంటే ఖరీదైన దానను మాత్రమే ఈ చేపలకు వేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ పెంచే చేపలు ఖరీదైనవణి... అలాంటప్పుడు తాము ఎక్కడ కూడా రాజీ పడకుండా మా అన్నతో కూడిన ఆహారాన్ని మాత్రమే చేపలకు వేయడం జరుగుతుందన్నారు. తమ చేపల చెరువుల వల్ల పరిసర ప్రాంతాల పంటలకు గాని, రైతులకు సైతం ఇలాంటి నష్టం ఉండదన్నారు. పత్రికల్లో వచ్చిన దాన్ని ఆయన ఖండిస్తూ విద్యుత్ శాఖ అనుమతి తీసుకున్నాము.... వాటికి సంబంధించిన ద్రోపత్రాలను సైతం సమర్పించారు.

## బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



ప్రజా వాయిస్/దేవరుప్పుల
జనగామ జిల్లాదేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామంలో ముత్యాలమ్మ బోనాలు, చౌడూరు గ్రామంలో పోచమ్మ బోనాల పండుగలో పాల్గొని ముత్యాలమ్మ తల్లిని, పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ పల్లె సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న గ్రామ ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.యొక్క కార్యక్రమంలో మండల నాయకులు,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణే మా ధ్యేయం"

**కమ్యూనిటీ కాంటాక్ట్‌తో నేరాలకు చెక్ పెడుతున్న ఎస్ఐ గంగారం!**

ప్రజా వాయిస్ మంచిర్యాల /క్రైమ్
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రాంపుర్ గ్రామంలో సోమవారం ఉదయం విస్తృత స్థాయిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేవాపూర్ ఎస్ఐ గంగారం నేతృత్వంలో ఈ తనిఖీలు చేపట్టారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది.తనిఖీల్లో భాగంగా పోలీసులు గ్రామంలో విస్తృతంగా గాలింపు చేపట్టి మొత్తం 45 బైక్‌లు, 1 ఆటో మరియు 2 ట్రాలీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని మరియు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు.?ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్ఐ గంగారం మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని,



ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఫిషింగ్ సందేశాలు, ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు.సమాజంలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్ఐ పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ వాడకం వల్ల యువత భవిత నాశనం కావడంతో పాటు సమాజానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి పెట్టాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.?ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ వాడాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. అత్యవసర సమయాల్లో ప్రజలు తక్షణ సహాయం కోసం డయల్ 100 లేదా 112 నంబర్లను సంప్రదించాలని సూచించారు.నేరాల కట్టడికి, స్వీయ రక్షణకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని ఎస్ఐ తెలిపారు. గ్రామాల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలతో పాటు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో ఎస్ఐ గంగారంతో పాటు దేవాపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని మంత్రి జూపల్లికి వినతి పత్రం

**స్థానిక సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా**

**సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం.**

**సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి**

ప్రజా వాయిస్.. వనపర్తి
భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్) వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో విద్య, వైద్యం స్థానిక సమస్యలపై, సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, మంత్రి జూపల్లి కృష్ణారావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత నెల రోజుల నుండి మండలంలో విద్య, వైద్యం స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వచ్చిన సమస్యల పైన గత ఎన్నోసార్లు అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావుకుఇచ్చిన ఇంకా పరిష్కారం కాలేదు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ లేకపోవడం వల్ల గర్భిణీతో ఉన్న



మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు, తక్షణమే అవసరమైనటువంటి డాక్టర్లను, సిబ్బందిని వెంటనే నియమించాలని వారి డిమాండ్ చేశారు. మండలంలో ప్రాథమిక, యుపిఎస్, హైస్కూల్లో కాళీ పోస్టులు ఉన్నాయని వెంటనే భర్తీ చేయాలి భర్తీ చేసేంతవరకు విద్యా వాలంటీలను నియమించాలని వారు కోరారు. అర్హులైన వారందరికీ వృద్ధాప్య పింఛన్లు ఇతర పింఛన్లు ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులు పంపిణీ చేయాలని, బస్సు సౌకర్యాలు లేని గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలి, రోడ్లు సౌకర్యం లేని గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించాలని, సింగోటం గోపాల్ దిన్నె లింకు కెనాల్ పనులు ప్రారంభించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల



సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అమలు చేయని పక్షంలో ప్రజలను సమీకరించి పోరాటాల నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా సందర్భంగా ఎంపీడీవో కు వినతి పత్రం ఇచ్చాం, మంత్రి జూపల్లి కృష్ణారావు కు మండలంలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబ్బాషా, గోపాల్ దీన్నే గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత, మండల నాయకులు ఎం రాములు,సిహెచ్ వెంకటయ్య, ఖాజా హుస్సేన్, ఆశన్న, వి కృష్ణయ్య, బాల గౌడ్, నిరంజన్, తిరుపతయ్య, వెంకటేశ్వర్ గౌడ్, రామకృష్ణ, రఘు, నరసింహ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ భూముల పరిశీలనకు ఒకే ఫార్మాట్

**- ఆధారాలు ఉంటేనే నిర్ణయాలు తీసుకోవాలి**
**- ప్రైవేట్ భూముల సమస్యలను 48 గంటల్లో పరిష్కరించాలి**
**- రెవెన్యూ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

ప్రజా వాయిస్ పెద్దపల్లి
22ఏ నిషేధిత భూములకు సంబంధించిన వ్యవహారాల్లో పూర్తి ఆధారాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తగిన నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి 22ఏ భూముల జాబితాపై రెవెన్యూ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వస్తున్న ఫిర్యాదులు, రికార్డుల పరిశీలన,



భూముల చేరిక, తొలగింపు ప్రక్రియలపై క్షేత్రస్థాయి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. 48 గంటల్లో ప్రైవేట్ భూముల సమస్యలకు పరిష్కారం ఏదైనా ప్రైవేట్ భూమి పొరపాటున 22ఏ నిషేధిత జాబితాలో నమోదైనట్లు నిర్ధారణ అయితే, నిజమైన హక్కుదారుల సమస్యలను 48 గంటల్లోగా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 22ఏ పరిశీలన, తొలగింపు ప్రక్రియకు సంబంధించి జిల్లావ్యాప్తంగా ఒకే రకమైన ఫార్మాట్‌ను రూపొందించాలని సూచించారు. జాబితా నుంచి తొలగించే ప్రతి సర్వే నంబర్‌కు నిర్దిష్ట కారణాలు, స్పష్టమైన రిమార్క్స్ నమోదు చేసి, సర్వే నంబర్ వారీగా డిలీటెడ్ లిస్ట్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.?ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ వద్దు ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడొద్దని, అదే సమయంలో సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా, పారదర్శకంగా సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. నిషేధిత భూముల ఫిర్యాదులపై రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ గంగయ్య, వివిధ మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలి

**ఇందిరమ్మ ఇండ్లతోపాటు స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించాలి**

**సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

ప్రజా వాయిస్/పాలకుర్తి
గత ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తామని చేస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచి నప్పటికీ అమలు చేయడంలో విఫలమైందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు.సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వాళ్ళ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ బొజ్జు రవీందర్ కి అందజేశారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ.. ఇంట్లో లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రకటించిన ఇంద్రమ్మ ఇండ్లు నిజమైన అర్హులకే ఇవ్వాలని, అధికారంలోకి వస్తే అన్ని పెన్షన్లు పెంచుతామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం వల్ల వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు పెన్షన్ పెంచుతారేమో అని ఆశగా ఎదురు చూస్తున్నారని వారు అన్నారు, మండల కేంద్రంలో ఇంటర్ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు పై స్థాయిచదువు కోసం దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల కేంద్రంలో జూనియర్ ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు, గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం శిథిల వ్యవస్థకు చేరుకున్నాయని వాటి నిర్మాణం వెంటనే పూర్తి చేసి పేదలకు పంచాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్న చదువులకు పట్టా సర్టిఫికెట్స్ ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుపుతున్నప్పటికీ యువతకు ఉద్యోగాలు భర్తీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు, ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచి 16 రకాల నిత్యవసర సరుకులు రేషన్ షాప్ ద్వారా అందించాలని, పాలకుర్తి మండలంలోని చెన్నూరు పాలకుర్తి రిజర్వాయర్ల నిర్మాణం పనులు



వేగంగా పూర్తి చేసి ఎల్ నినొ ప్రభావంతో చెరువుల్లో నీళు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, మూస్కుఇంద్రారెడ్డి, మల్పరాజు నరేష్, ఒగ్గుల లక్ష్మణ్, బాణాల వెంకన్న, కాకర్ల చిన్న సోమయ్య, పన్మటింటి ఐలయ్య, జి లక్ష్మి, కే వెన్నెల, బి రేణుక,డి చంద్రమ్మ, జి బుచ్చమ్మ, కే ఎల్లమ్మ, ఈ లచ్చుమ్మ, ఈ మైసమ్మ, డి యాకలక్ష్మి, ఏం మహేశ్వరి, డి యాకమ్మ తదితరులు పాల్గొన్నారు

# 25 మంది దాతలతో రక్తదాన శిబిరం విజయవంతం

**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం**

**జనం మెచ్చిన నాయకుడి జన్మదినం సందర్భంగా ఘనంగా మెగా రక్తదాన శిబిరం**

**బిఆర్ఎస్ నాయకులు**

**ప్రజా వాయిస్.. వనపర్తి**

వనపర్తి జిల్లావీపనగండ్ల మండల కేంద్రంలో జనం మెచ్చిన నాయకుడు, కొల్లాపూర్ మాజీ శాసన సభ్యులు భీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం విపనగండ్ల మండల కేంద్రం లో మండల టిఆర్ఎస్ నాయకులు,వీపనగండ్ల బి ఆర్ ఎస్ గ్రామ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో కర్నాకర్ రెడ్డి,ముంత మల్లయ్య,నారాయణ రెడ్డి,జొల్లు నారాయణ లు మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.రక్తదానం తో పాటు అన్నదాన కార్రక్మాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రక్తదానం – ప్రాణదానం అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు,



యువత, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఇబ్బందులు పడుతున్న వారికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని మండల టిఆర్ఎస్ నాయకులు తెలియజేశారు.ఈ సందర్భంగా భీరం హర్షవర్ధన్ రెడ్డి ని పలువురు నాయకులు, అభిమానులు అభినందిస్తూ, ప్రజల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, అవసరమైన వారికి అండగా నిలిచే నాయకుడిగా ఆయన ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, పుల్గర్ చర్ల సర్పంచ్ బాలరాజ్ యాదవ్,మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి,సురేందర్ రెడ్డి.యాదవస్వామి తదితరులు పాల్గొన్నారు,

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి 08 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**ప్రజా వాయిస్ ఫర్ కర్నూల్ ఆగస్టు 31**

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రత్యక్షంగా పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 08 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 04,తగు న్యాయం సంబంధించిన అర్జీలు 03 , భార్య భర్తల గొడవలు 01 స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ కి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలియజేశారు.

# స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జనగామ పట్టణంలో ప్రజల అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.**

**మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే చర్యలు చేపట్టాలి**

**లేకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం .**

**జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి**

**ప్రజా వాయిస్/జనగామ జిల్లా బ్యూరో**

జనగామ పట్టణంలోని స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డికి సమర్పించారు.ఈ సందర్భంగా ధర్నాను పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షత వహించగా సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జనగామ పట్టణంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా మున్సిపల్ అధికారులు, తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలో నెహ్రూ పార్క్ సమీపంలోని బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది. బ్రిడ్జికి ఇరువైపులా రావి చెట్లు పెరిగి ప్రమాదకరంగా మారాయని, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి చెట్లను తొలగించి బ్రిడ్జి



మరమ్మతులకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు.చీటకోడూరు డ్యాం నుంచి ఫిల్టర్ బెడ్ ద్వారా లక్షల రూపాయలు ఖర్చు చేసి నీటిని శుద్ధి చేస్తున్నప్పటికీ ప్రజలకు రంగు మారిన నీరు సరఫరా అవుతుండటం బాధాకరమని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, పరిశుభ్రమైన తాగునీటిని అందించాల్సిన బాధ్యత మున్సిపాలిటీ, ప్రభుత్వంపై ఉందని, వెంటనే నీటి నాణ్యతను పరిశీలించి స్వచ్ఛమైన మంచినీటిని ప్రజలకు అందించాలని అన్నారు.పట్టణంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్ని రకాల సామాజిక భద్రతా పెన్షన్లు అందించాలని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలం ప్రభుత్వమే కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చాలని అన్నారు.అదేవిధంగా పట్టణంలో కుక్కలు, కోతుల బెడదను నివారించేందుకు మున్సిపల్ అధికారులు పూర్తిగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. వీటి వల్ల ప్రజలు, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పట్టణంలోని పారిశుద్ధ్యం, డ్రైనేజీలు, సరిగా తీయకపోవడం వల్ల ఎక్కడికక్కడ దోమలు పెరిగి ప్రజలను కుట్టడం వల్ల ఇంటింటికి జ్వరాల బారిన ప్రజలు పడుతున్నారు అని అన్నారు మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వీడి పాశుద్ధ సమస్యను పరిష్కరించి దోమల మందును పిచ్చకారి చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి ఆయిల్ బాయిల్ వేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు రోడ్లు, బాణాపురం నుండి ఏసి రెడ్డి నగర్ కు పోయే దారిలో వీధి దీపాలు లేవని అనేకసార్లు ప్రజల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి అన్నారు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం, మున్సిపాలిటీ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యతను విస్మరించకూడదని అన్నారు.ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించి జనగామ పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని జోగు ప్రకాష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం పల్లెర్ల లలిత శాఖ కార్యదర్శిలు ఎండి గౌసియా దామెర అబ్రహం లింకన్ గుంటి పెళ్లి బాలు గంగరబోయిన మల్లేష్ రాజ్ పచ్చ గల వెంకటేష్ మాదాసు సుధాకర్ సిలువేరు ఉపేందర్ ఎర్ర అనిత మేడ సుగుణ ఎండి మైబెల్లి బిట్ల లక్ష్మి ఎండి మునీర్ కుమార్ చింత సిద్ధిరాల ఉపేందర్ తిమోతి ఎండి నాజియా శాంత పద్మ రేణుక పాల్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికి సలాం.. కుటుంబానికి చేయూత

**- అకాల మరణించిన క్లాస్‌మేట్ కుటుంబానికి అండగా స్నేహితులు**

**- నిత్యావసర వస్తువులతో పాటు రూ.45 వేల ఆర్థిక సాయం**

**- మానవత్వాన్ని చాటిన ఆలంపల్లి ఉన్నత పాఠశాల 1992-93 పదో తరగతి బ్యాచ్**



**ప్రజావాయిస్/వికారాబాద్:**

వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992--93 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. తమతో కలిసి చదువుకున్న గున్నె శేఖర్ ఇటీవల అకాల మరణం చెందడంతో, అతని కుటుంబాన్ని ఆదుకునేందుకు క్లాస్‌మేట్స్ ముందుకు వచ్చారు.మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన పూర్వ విద్యార్థులు వారికి నిత్యావసర వస్తువులను అందజేయడంతో పాటు, తమ వంతు సహాయంగా అందరూ కలిసి రూ.45 వేల ఆర్థిక సాయం అందించారు. ఆపద సమయంలో తోటి విద్యార్థి కుటుంబానికి అండగా నిలిచి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు.చదువుకునే రోజుల్లో ఏర్పడిన స్నేహం కాలంతో చెరిగిపోలేదని, ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని వారు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సేవా భావాన్ని పలువురు అభినందించారు.

# ప్రజల చెంతకే పాలన గ్రామాల అభివృద్ధే ధ్యేయం – ఎమ్మెల్యే డాక్టర్.చిక్కుడు వంశీకృష్ణ

**అభివృద్ధిని ఓర్చుకోలేక విషం చిమ్ముతున్న బిఆర్ఎస్ నాయకులు**

**వెయ్యి రోజుల పరిపాలనలో వెయ్యంతలుగా ఆశీర్వదించిన ప్రజలు**

**మిగిలిన గ్యారంటీలను తప్పక అమలు చేస్తాం ఎవరు కూడా అపోహలు నమ్మొద్దు**

**ప్రజా వాయిస్ ఆగస్టు 31**

బల్మూర్ మండలం తుమ్మన్‌పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని సోమవారం ఉదయం స్థానిక సర్పంచ్ పుట్ట సురేష్ ఆధ్వర్యంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై అనంతరం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ



మాట్లాడుతూ మాట్లాడుతూ. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగుతుందని పేర్కొన్నారు. అభివృద్ధిని ఓర్చుకోలేని బిఆర్ఎస్ ప్రభుత్వం కారుకూతురు కోస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ప్రజల్లోనికి విషం చిమ్ముతున్నారని పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు విసుకు చెంది రేవంత్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వానికి డోకా లేదని ప్రజల వద్దకే పరిపాలన అందిస్తున్నందుకు ఓర్చుకోలేని నాయకులు అబద్ధపు సాక్షాలు పలుకుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రతి ఒక్కరూ దానిని గమనించి సమయస్ఫూర్తి చేత బిఆర్ఎస్ ఆగడాలను తిప్పి కొట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు త్వరలోనే మిగిలిన ఇచ్చిన హామీలను పూర్తి చేయడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సమక్షంలో విశ్లేషణలు జరుగుతున్నాయని ఎవరు కూడా అపోహలు పెట్టుకోకూడదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాంప్రసాద్ గౌడ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్ గౌడ్, రెవెన్యూ అధికారులు మరియు మండల పరిషత్ అధికారులు జిపిఓలు మరియు ,వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలే టార్గెట్..

**- అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్**

**- తాండూరులో 5.. కర్ణాటకలో 3 కేసులు ఛేదించిన పోలీసులు**

**- అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్**




**ప్రజావాయిస్/వికారాబాద్ జిల్లా బ్యూరో:**

ఒంటరిగా నివసించే వితంతు, వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని వారి దృష్టిని మరల్చి బంగారు ఆభరణాలు దొంగిలిస్తున్న అంతర్రాష్ట్ర నిందితురాలిని వికారాబాద్ సి సి ఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన 5 కేసులతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని గదగ్ టౌన్, నవనగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మరో 3 కేసులను పోలీసులు ఛేదించారు.వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్ ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, నిందితురాలి కదలికలు, నేరం జరిగిన తీరును విశ్లేషించి ఆమెను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.తాండూరు పరిధిలోని 5 కేసుల్లో సుమారు 9.5 తులాల బంగారం, కర్ణాటకలోని 3 కేసుల్లో 14.5 తులాల బంగారు ఆభరణాలు అపహరించినట్లు పోలీసులు గుర్తించారు. నిందితురాలిపై గతంలో మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాలో, హైదరాబాద్‌లోనూ పలు కేసులు నమోదైనట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఒంటరిగా నివసించే మహిళలు, వృద్ధులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దృష్టి మరల్చే ప్రయత్నాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సి సి ఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్ సూచించారు. కేసుల ఛేదింపులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని అదనపు ఎస్పీ రాజేశ్ మీనా అభినందించారు.

# కార్యకర్త కుటుంబానికి చేయూత

**.నిత్యవసరవస్తువులతోఆర్థికసాయన్ని అందించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఈసం స్వామి**



**ప్రజా వాయిస్ కొత్త గూడ...**

కొత్త గూడ మండలంలోని బక్కచింతలపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త కత్తి మల్లేష్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందడంతో వారి కుటుంబానికి సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పరామర్శించారు. అనంతరం కత్తి మల్లేష్ కుటుంబానికి బియ్యం మరియు నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసం స్వామి అందజేశారు. పార్టీ కార్యకర్తలను నాయకత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్, అధికార ప్రతినిధి బానోతు నెహ్రు నాయక్, వాసం వెంకన్న, చింతా అనిల్, సింగం కళ్యాణ్, ముత్యాల వెంకన్న,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# సేవ దృక్పథంతో బాధిత కుటుంబాలకు అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**ప్రజా వాయిస్/రాయపర్తి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ‘కొండూరు గ్రామంలో.బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ బోలెషబ్ తల్లి మహ్మద్ చంద్ బీ మరియు అదే గ్రామానికి చెందిన రామారపు సంజీవ ఇటీవల మరణించగా, సోమవారం వారి ఇంటి వద్ద చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పిస్తూ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం చేసినజఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, కర్ర రవీందర్ రెడ్డి, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి,



పెందోట శివ స్థానిక నాయకులు అయిన దేశాబోయిన ఉపేందర్, పెండ్లి వెంకన్న, శాస్రబోయిన యాకయ్య, పెండ్లి సంపత్, ల్యాదేళ్ల ప్రశాంత్, పట్నం సురేష్, పులి ఓంకార్, అడ్లూరి శ్రీను, పెండ్లి నరేష్, కాశి విశ్వనాధ్, చిలుముల స్వామి, పెండ్లి రమేష్, పూస రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి!!

**రాత్రివేళల్లో ట్రాక్టర్ల ఓవర్ స్పీడ్ తో ప్రజలకు ఇబ్బందులు..**

**ప్రజావాణిలో గ్రామస్తుల ఫిర్యాదు...**

**ప్రజా వాయిస్ బూర్గంపాడు**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరుతూ స్థానికులు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రం లోని అంబేద్కర్ కాలనీ సమీపంలోని కిన్నెరసాని ఉపనది నుంచి గత కొంతకాలంగా అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది.సుమారు 30 ట్రాక్టర్ల,లారీల ద్వారా రాత్రివేళల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు.జనావాసాల మధ్యగా ట్రాక్టర్లు శృతి మించిన వేగంతో వెళ్లడం తో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. కొందరు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని, ట్రాక్టర్ల ధ్వనులతో రాత్రివేళల్లో చిన్నారులు, వృద్ధులకు నిద్రాభంగం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు స్థానికులు ప్రయత్నిస్తే ట్రాక్టర్ యజమానులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ వ్యక్తిగత దాడులకు దిగుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రాత్రివేళల్లో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై తహసీల్దార్, పోలీస్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ట్రాక్టర్ల రాకపోకలను నియంత్రించాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి స్థానికులకు రక్షణ కల్పించాలని ప్రజావాణిలో గ్రామస్తులు కోరారు.

# ఏజెన్సీ ప్రాంత గౌడ సొసైటీలను పునరుద్ధరించాలి

**ములుగులో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలి**

**గౌడుల సమస్యలు పరిష్కరించాలి: పైడిమల్ల భాస్కర్ గౌడ్**



**ప్రజా వాయిస్ ములుగు జిల్లా:/**

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ములుగు ప్రాంత గౌడుల సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందజేశారు.అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల భాస్కర్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు బొడిగె సదయ్య గౌడ్ మాట్లాడుతూ..... ఏజెన్సీ ప్రాంతంలోని గౌడ సొసైటీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, గౌడల కోసం కమ్యూనిటీ భవనం నిర్మించాలని కోరారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాటి చెట్టు నుంచి పడి మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలని, ప్రమాదవశాత్తు గాయపడిన గీత కార్మికులకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గీత కార్మికులను ఎస్టీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గౌడుల సంక్షేమం, గీత కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ముంజల బిక్షపతి గౌడ్, పైడిమల్ల గంగాధర్, బుర్ర జనార్ధన్ గౌడ్, ఓడ రాజు గౌడ్, పెరుమండ్ల లక్ష్మణ్ గౌడ్, ఆరెల్లి కుమార్ గౌడ్, పైడిమల్ల మొగిలి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జంగా వెంకటయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**మిర్యాలగూడ,ప్రజా వాయిస్.**

మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు జంగా వెంకటయ్య ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు గాయం ఉపేందర్‌రెడ్డి సోమవారం ఆయనను పరామర్శించారు. వెంకటయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచన మేరకు పూర్తిస్థాయిలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వెంకటయ్య కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని ఉపేందర్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆయన వెంట చెరుకూరి కోటేశ్వరరావు (కోటి) ఉన్నారు.

# 1000 రోజులు కాంగ్రెస్ పాలనలో ,ప్రజల సమస్యలపై,వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరశంఖం

**మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**
**బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు సూచనలు**

**ప్రజా వాయిస్ ఆగస్టు 31**

సోమవారంనాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు,తిమ్మాజీపేట, బిజినపల్లి, నాగర్‌కర్నూల్ రూరల్,టౌన్ తెలకపల్లి, తాడూరు మండలాల నుంచి హాజరైన ముఖ్య నాయకులతో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటానికి మహిళలు, యువత, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి విజయవంతం చేయాలని మాజి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించిందని కానీ నేడు ఆ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉందని

**ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమిటి?**

అందులో ఎన్ని అమలు చేశారు.ఎన్ని అమలు చేయలేదు.అమలు చేయని హామీల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు ఏమిటి

ఈ అంశాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వాస్తవాలు, నిజాలు అధికారిక గణాంకాలను ఆధారంతో సహా వివరించాలని ప్రతి



కార్యకర్తలకు సూచనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

రోజు ప్రతి గ్రామంలో ప్రజలకి కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీలపైన చర్చ కార్యక్రమం చేయాలని ప్రతి మండల్ స్థాయి నాయకుడు తన పరిధిలోని గ్రామాలను నిరంతరం సందర్శించాలని జిల్లా కేంద్రంలో,ప్రతి మండలంలో నిరసన కార్యక్రమాలు పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో,ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ వైఫల్యాలపై సచేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల నాయకత్వం ముందుగానే కార్యాచరణ రూపొందించి నాయకులు, కార్యకర్తల సమన్వయం చేసుకొని గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాల నిర్వహణ కోసం కృషి చేయాలని కేవలం కార్యక్రమం నిర్వహించడం కాదు... ప్రజా సమస్యకు పరిష్కారం వచ్చే వరకు పోరాటం కొనసాగించాలని మహిళల సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మహిళలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహిళలతో కలిసి గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించాలని మహిళలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి మహిళలకు ఇచ్చిన హామీలు వాటి అమలు పరిస్థితిమహిళలకు సంబంధించిన సంక్షేమ పథకాల ప్రస్తుత పరిస్థితి పెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలు వంటి అంశాలపై చర్చించాలని మహిళల సమస్యలను మహిళల గొంతుతోనే ప్రజల్లోకి తీసుకెళ్లాలని విద్యార్థులు, యువత సమస్యలపై పోరాటం విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామం నుంచి మండల స్థాయి వరకు గుర్తించాలని ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగాలు, నోటిఫికేషన్లు, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై విద్యార్థులు, యువతతో చర్చలు నిర్వహించి అవసరమైన చోట ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేపట్టాలని రైతుల సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకోవాలని ప్రతి గ్రామంలో రైతులతో సమావేశమై వారి సమస్యలను నమోదు చేయాలని రైతు బంధు పైన రైతు రుణమాఫీపైన సాగునీరు ఎరువులు, విత్తనాల లభ్యత కరెంట్ పైన వంటి అంశాలను గుర్తించి ప్రభుత్వ వైపాల్యాలను రైతుల దృష్టికి తీసుకెళ్లాలని ప్రజల సమస్యలపై ప్రతి గ్రామంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రతి నాయకుడు గ్రామంలో ఉండాలని ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండాలని.ప్రతి సమస్యపై స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలకే గుర్తు చేయాలని ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ ఆదేశాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలి గ్రామ స్థాయిలో పార్టీ బలపడితేనే రేపు మనం అధికారంలోకి రాగలం అని అందుకే ప్రతి బీఆర్ఎస్ నాయకుడు, ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లి... ప్రజల సమస్యలపై పోరాడి... ప్రజల గొంతుకగా నిలవాలని తెలిపారు.ఈ సమావేశంలో అన్ని గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పోలీస్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షునిగా హెడ్ కానిస్టేబుల్ చిన్న నాయక్..

**ఉపాధ్యక్షులుగా నాగర్ కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి మరియు తాడూర్ ఎస్సై రాములు**

**నూతనంగా ఎన్నికైన పోలీస్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షులను ఉపాధ్యక్షులను మరియు సభ్యులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**

**ప్రజా వాయిస్ నాగర్ కర్నూల్ ఆగస్టు 31**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి నిర్వహించిన పోలీస్ వెల్ఫేర్ సంఘం ఎన్నికలలో గెలుపొందిన పోలీస్ అభ్యర్థులను అధ్యక్షులను మరియు ఉపాధ్యక్షులను పోలీస్ వెల్ఫేర్ సంఘం కమిటీ సభ్యులను సోమవారం ఉదయం స్థానిక నాగర్ కర్నూల్ జిల్లా పోలీసు కార్యాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ శాలువాతో సత్కరించి వారికి దిశా నిర్దేశాలు చేయడం జరిగింది, అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ వెల్ఫేర్ సంఘానికి రాష్ట్రంలో మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని అంతా సహోదర భావంతో ఒకే కుటుంబం అనుకొని అందరికీ న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు భేదాభిప్రాయాలు తావు లేకుండా పదవి అహంకారాన్ని చూపెట్టకుండా మన ప్రవర్తన సమాజానికి మాదిరికరంగా ఉండేలా ప్రతి ఒక్కరు కూడా సహాయము చేసే గుణాన్ని అవలంబించుకుని ఉన్నత కీర్తి ప్రశంసలు పొందుకునేలా తమ యొక్క వైఖరిని చూపించాలని వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు నాగర్కర్నూల్



డిఎస్పీ శ్రీనివాస్ ఏవో కృష్ణయ్య తో పాటు గెలుపొందిన పోలీస్ అభ్యర్థులు పాల్గొనడం జరిగిందని జిల్లా పోలీసు అధికారిక కార్యాలయం తెలిసింది

# నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు డిమాండ్**

**ప్రజా వాయిస్, హుజూర్ నగర్, ఆగష్టు 31**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు జనాభా ప్రాతిపదికన సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.సోమవారం హుజూర్‌నగర్ లో నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో బీసీలు సుమారు 52 శాతం ఉన్నప్పటికీ నామినేటెడ్ పోస్టుల భర్తీలో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధిక జనాభా కలిగిన బీసీలకు న్యాయం చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తూ,



పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తున్న బీసీ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బీసీలను అణగదొక్కే విధానాలకు స్వస్తి పలికి, వారికి నామినేటెడ్ పదవుల్లో తగిన అవకాశాలు కల్పించాలని కోరారు.ప్రత్యేకంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని,హుజూర్‌నగర్ గ్రంథాలయ చైర్మన్ పదవితో పాటు దేవాలయ కమిటీల్లో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కోరారు. విశ్వబ్రాహ్మణ, పద్మశాలి, నాయీ బ్రాహ్మణ, కుమ్మరి, రజక తదితర బీసీ సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. హుజూర్‌నగర్‌లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి రాష్ట్రంలోని ఇతర నియోజక వర్గాలకు ఆదర్శంగా నిలవాలని శ్రీనివాసరావు ఆకాంక్షించారు.ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఒట్టికూటి శ్రీనివాస్ గౌడ్, కర్నే కృష్ణ, గంజి శివ, హనుమంత రావు, నిమ్మనగోటి శివకుమార్, బండి నాగేశ్వరరావు, కర్నే వెంకటేశ్వర్లు తదితర బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల నుంచి యువత తరలిరావాలి

**శ్రీకృష్ణాష్టమి వేడుకలను విజయవంతం చేయాలి**

**మాజీ కూడా చైర్మన్,యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్. సంగం రెడ్డి సుందర్‌రాజ్ యాదవ్**

**ప్రజా వాయిస్ హనుమకొండ/ హసన్ పర్తి**

హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో సెప్టెంబర్ 4న నిర్వహించనున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలకు గ్రామాల నుంచి యువత, మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, మాజీ కూడా చైర్మన్, యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ సంగం రెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం సీతంపేట మడిపల్లి గ్రామాలలో యాదవ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు. సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ని శాలువాతో సత్కరించి బొకేను అందజేసి స్వాగతం పలికారు. శ్రీకృష్ణాష్టమి పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్



మాట్లాడుతూ...శ్రీకృష్ణుడి సందేశాలు, యాదవుల ఐక్యతను చాటేలా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. జిల్లాలోని గ్రామాల నుంచి యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు మంత్రులు కళాకారులు హాజరవుతున్నారని తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల వరకు రామ్ నగర్ లోని బీసీ భవన్ నుండి కాళోజి కళాక్షేత్రం వరకు శ్రీకృష్ణ రథయాత్ర ప్రారంభం అవుతుందని, దీనికి పెద్ద ఎత్తున యువత హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# స్మశానవాటికలో కనీస వసతులు కల్పించాలి

- **అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేదు**
- **వర్షాకాలంలో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం**
- **మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్ డిమాండ్**

**ప్రజా వాయిస్ గోదావరిఖని**

స్మశానవాటికలో కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించడం లేదని మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ప్రజా వాయిస్ విలేకరులతో మాట్లాడుతూ.. స్మశానవాటిక అభివృద్ధిపై అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మనిషి చివరి మజిలీ అయిన స్మశానవాటికలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా



వర్షాకాలంలో స్మశానవాటికకు వెళ్లే రహదారులు బురదమయంగా మారడంతో పాటు నీరు నిలిచిపోయి అంత్యక్రియలు నిర్వహించడం నరకప్రాయంగా మారుతోందని పేర్కొన్నారు. స్మశానవాటికలో తక్షణమే సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి పారుదల, విద్యుత్ దీపాలు, అంత్యక్రియల షెడ్, తాగునీరు మరియు పరిశుభ్రత వంటి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని శివకుమార్ హెచ్చరించారు.



# రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ ఆకస్మిక తనిఖీలు

## పెండింగ్ కేసులపై సీరియస్!

**ప్రజా వాయిస్/రామకృష్ణాపూర్**
మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం బెల్లంపల్లి ఏసీపీ వి. కిరణ్ కుమార్ ఆకస్మికంగా పర్యటించారు. స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులపై అధికారులతో సమీక్ష నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణపై పోలీసులకు దిశానిర్దేశం చేశారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఏసీపీ కిరణ్ కుమార్‌కు సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ కార్యాలయ ఆదేశాల మేరకు స్టేషన్‌లోని పెండింగ్ ఫైళ్లు, కేసుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో సిబ్బంది పాటించాల్సిన జాగ్రత్తలు, విధి నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులపై పలు సూచనలు చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీల అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏసీపీ మొక్కలు నాటి పచ్చదనాన్ని చాటారు.?ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ వి. కిరణ్ కుమార్‌తో పాటు మందమర్రి సీఐ పి. రమేష్, రామకృష్ణాపూర్ ఎస్ఐ జె. శ్రీధర్, పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే నా మొదటి ప్రాధాన్యత

## షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడుపల్లి పెంటారెడ్డి

## నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భరత్



**( ప్రజా వాయిస్ షాబాద్ )**
షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గూడుపల్లి పెంటారెడ్డి పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమం ఎమ్మెస్ గార్డెన్ లో అత్యంత వైభవంగా జరిగినది ముఖ్యఅతిథిగా చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన బీమ్ భరత్ పాల్గొని నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేశారు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పెంటారెడ్డికి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. మండలంలో ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించనని, ప్రతి నాయకుడిని, కార్యకర్తను సమానంగా గౌరవిస్తూ ఐక్యంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీకి బలమైన పునాదులు వేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వారధిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, మొయినాబాద్ మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్, గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి, తమ్మలి రవీందర్ తో పాటు పలువురు మాజీ, ప్రస్తుత సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యువజన నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సింగరేణికి కౌంటర్ దాఖలుకు 3 వారాల గడువు

- చట్టబద్ధమైన భూసేకరణ ప్రక్రియ లేకుండా నిర్బంధంగా స్వాధీనానికి యత్నం
- రైతుల రిట్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ కె. శరత్ ధర్మాసనం
- విచారణ సందర్భంగా పిటిషనర్ల తరఫున ప్రముఖ న్యాయవాది వాదనలు వినిపించారు

**ప్రజా వాయిస్ మంథని**

చట్టబద్ధమైన భూసేకరణ విధానాలను పాటించకుండా రైతుల భూములను స్వాధీనం చేసుకునేందుకు సింగరేణి సంస్థ ప్రయత్నించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన పేద రైతులు తమ భూముల రక్షణ కోసం దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేసు సమగ్ర వివరాలతో కూడిన కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సిందిగా సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశిస్తూ గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ జస్టిస్ కె. శరత్ గారి ధర్మాసనం మూడు వారాల సమయాన్ని ఇచ్చింది. ?చట్టపరమైన ప్రక్రియను పాటించలేదనే ఆరోపణలు ?గుంజపడుగు గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ బోగె సరోజ, బోగె రాజనర్సు, మొహమ్మద్ రఫీ, ఉదారి శంకర్ మరియు కోల ఓదమ్మలు సంయుక్తంగా హైకోర్టులో డబ్ల్యూపీ నంబర్ 3265/2024 ద్వారా రిట్ పిటిషన్ దాఖలు చేశారు. గుంజపడుగు పరిధిలోని సర్వే నంబర్ 651 మరియు దాని అనుబంధ సబ్-డివిజన్లలో ఉన్న భూములను సింగరేణి యాజమాన్యం మరియు స్థానిక రెవెన్యూ అధికారులు ఎటువంటి ముందస్తు చట్టబద్ధ నోటీసులు ఇవ్వకుండా, నష్టపరిహార ప్రక్రియను నిర్వహించకుండా ఖాళీ చేయించేందుకు యత్నిస్తున్నారని పిటిషనర్లు కోర్టుకు వివరించారు. దశాబ్దాలుగా ఈ భూములనే నమ్ముకుని సాగు చేసుకుంటున్న తమ పొలాలను బలవంతంగా లాక్కుంటే తమ జీవనాధారం దెబ్బతింటుందని రైతులు ధర్మాసనానికి నివేదించారు.

# క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యం

## వైద్యాధికారి డాక్టర్ ఫాతిమా

## షాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు ఉచిత హెచ్‌పివి టీకాలు



**( ప్రజా వాయిస్ షాబాద్ )**
షాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఫాతిమా నేతృత్వంలో 15 సంవత్సరాల వయస్సు దాటిన విద్యార్థినులకు ప్రాణాంతక క్యాన్సర్ సోకకుండా ముందస్తు రక్షణగా ఉచిత హెచ్‌పివి టీకా పంపిణీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 15 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఈ హెచ్‌పివి టీకాను తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు సరైన సమయంలో ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే సెర్వికల్ క్యాన్సర్ వంటి మహమ్మారులను ముందస్తుగానే సమర్థవంతంగా అరికట్టవచ్చని స్పష్టం చేశారు. విద్యార్థినుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి టీకా తీసుకునేలా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# సీపీఎస్ రద్దు..ఓపీఎస్ అమలు చేయాల్సిందే

## సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినం గా విజయవంతం చేయాలి

## : గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ

**ప్రజా వాయిస్,హైదరాబాద్:**

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబర్ 1న నిర్వహించే 'పెన్షన్ విద్రోహ దినం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ పిలుపునిచ్చారు.సీపీఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే మహమ్మారిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత లేకుండా చేసే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించినప్పటికీ.. రెండున్నరేళ్లు దాటినా సమస్యకు పరిష్కారం లభించలేదని విమర్శించారు.ఉద్యోగులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓపీఎస్ సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 1న నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి భాగస్వామై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని విడనాడాలని బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఉద్యోగులు ప్రభుత్వంలో, ప్రజల్లో అంతర్భాగమని గుర్తించి వారి న్యాయమైన హక్కులను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ఆర్థిక భద్రత, కుటుంబాల భవిష్యత్తు కోసం ఓపీఎస్ అమలు అత్యవసరమని పేర్కొన్నారు.రాష్ట్ర జేఏసీ ఇచ్చే ప్రతి పిలుపును ఉద్యోగులు ఐక్యంగా విజయవంతం చేస్తేనే తమ హక్కులను సాధించుకోగలమని తెలిపారు. అందువల్ల సెప్టెంబర్ 1న జరిగే 'పెన్షన్ విద్రోహ దినం' కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఓపీఎస్ సాధన ఉద్యమానికి బలం చేకూర్చాలని బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# ఆన్ లైన్ చేస్తేనే.. బోనస్

## వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్

**ప్రజా వాయిస్ వేములపల్లి:**

వానాకాలం పంటల సీజన్‌లో ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాల వరిని సాగు చేసే రైతులకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ అందించనున్నట్లు వేములపల్లి మండల వ్యవసాయ అధికారి ఆర్. కిషోర్ నాయక్ తెలిపారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను పొందేందుకు అర్హులైన రైతులు వ్యవసాయ శాఖ అధికారులు లేదా సంబంధిత ఎరువులు, విత్తనాల డీలర్ల వద్ద రైతులు తాము సాగుచేసిన సన్న రకం విత్తనాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఏడు సన్న రకాల వరిని సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకున్న అర్హులైన రైతులకు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ అందజేస్తామని వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సకాలంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు

బోనస్ వర్తించే ఏడు సన్న వరి రకాలు
ఆర్ఎన్ఆర్-1548 (తెలంగాణ సోనా),బీపీటీ-5204 (సాంబ మసూరి),కేఎన్ఎం-1638,హెచ్ఎంటీ సోనా,జైశ్రీరామ్,డబ్ల్యుజీఎల్-44,కేఎన్ఎం-7715




# కులం పేరుతో దూషిస్తే, చట్టనిత్య నేరం

## ఏ,ఎస్,ఐ సమియుద్దీన్

**ఆగస్ట్ 31 (ప్రజా వాయిస్) చేగుంట**
చేగుంట మండలం కసాన్ పల్లి తండా లో, సోమవారం నాడు సర్పంచ్ బిక్య నాయక్, అధ్యక్షతన గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు.ఏఎస్ఐ సమీయొద్దీన్ మాట్లాడుతూ, ఎస్సీ కులం పేరుతో ఉన్నవారిని కులం పేరు పెట్టి దూషించిన, గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు నగదు., విదేశీ చదువుల. కొరకు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది, అన్నారు, ఈ కార్యక్రమం లో, సర్పంచ్ బిక్యా నాయక్, ఉపసర్పంచ్ నిలం రెడ్డి , మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ సెక్రెటరీ నాగరాజు, జిపిఓ రతన్ కుమారి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్, శ్రీనివాస్, వార్డ్ సభ్యులు, పోలీస్ కానిస్టేబుల్ దుర్గేష్, లక్ష్మణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,



# భాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆడువాలా జ్యోతి - లక్ష్మణ్

**ధర్మపురి, ఆగష్టు 31 (ప్రజా వాయిస్) :**
జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ మునిసిపల్ ఛైర్ పర్సన్ వేముల నాగ లక్ష్మీ తల్లి గంగమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా.. సోమవారం రోజు సాయంత్రం వేళలో జగిత్యాల పట్టణ మాజీ మునిసిపల్ ఛైర్ పర్సన్ ఆడువాలా జ్యోతి - లక్ష్మణ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, జగిత్యాల పట్టణ మాజీ మునిసిపల్ ఛైర్మన్ గిరి నాగ భూషణం, మాజీ కౌన్సిలర్ వీర బత్తిని శ్రీనివాస్, కోక్కుల రమేష్ లతో పాటు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి-పిల్లికొట్టాల డబుల్ రోడ్డు కోసం బీఆర్ఎస్ పాదయాత్ర


**వెల్దుర్తి ప్రజా వాయిస్**
మెదక్ జిల్లా వెల్దుర్తి-పిల్లికొట్టాల డబుల్ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా నర్సాపూర్ శాసనసభ్యులు సునితా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు.వెల్దుర్తి నుంచి మెదక్ కలెక్టరేట్ వరకు పాదయాత్రగా బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు.. రహదారి నిర్మాణం చేపట్టాలని నినాదాలు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వెల్దుర్తి-పిల్లికొట్టాల డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని నాయకులు తెలిపారు. ప్రభుత్వం మారిన అనంతరం ఆ నిధులను రద్దు చేసి పనులను నిలిపివేశారని ఆరోపించారు.రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రమాదాల ముప్పు కూడా ఉందని తెలిపారు.వెంటనే నిధులు విడుదల చేసి వెల్దుర్తి-పిల్లికొట్టాల డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాదయాత్ర అనంతరం మెదక్ జిల్లా కలెక్టరేట్లో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్ను కలిసి రహదారి నిర్మాణానికి సంబంధించిన సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ , మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.
